## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఆత్మకథ | 40.00 |
| 2. | గుప్తవిద్య - ఒక పరిచయం | 45.00 |
| 3. | సూర్యకిరణ విజ్ఞానము | 40.00 |
| 4. | వేదమయ జీవనం | 30.00 |
| 5. | ప్రాక్టికల్ థియాసఫీ | 25.00 |
| 6. | రహస్య జ్యోతిర్విద్య | 25.00 |
| 7. | శ్వాస ధ్యానము | 12.00 |
| 8. | ధ్యానానికి మొదటి మెట్లు - యమ, నియమాలు | 12.00 |
| 9. | 2011 లోగా జరుగనున్న మూడు విప్లవాలు | 15.00 |
| 10. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 12.00 |
| 11. | భారతీయ సంస్కృతి అందించే మూడు వరాలు | 10.00 |
| 12. | సాయి భక్తుల జీవిత విధానము | 10.00 |
| 13. | సాయి అనుగ్రహానికి ఆచరణ సూత్రాలు | 10.00 |
| 002. | సమర్థ సద్గురు పూర్ణ ధ్యానవిధానము | 1.00 |
| 003. | ప్రజ్ఞాయుగ సమాజపు రూపురేఖలు - 1 | 1.00 |
| 004. | ప్రజ్ఞాయుగ సమాజపు రూపురేఖలు - 2 | 1.00 |
| 005. | ప్రజ్ఞాయుగ సమాజపు రూపురేఖలు - 3 | 1.00 |
| 006. | ఒకే విశ్వం ఈసారి ఏర్పడి తీరుతుంది. | 1.00 |
| 007. | అర్థతంత్రములో రానున్న మార్పులు | 1.00 |
| 008. | దార్శనికులు, వైజ్ఞానికులలో రానున్న మార్పు | 1.00 |

(వి.పి.పి. ద్వారా రూ. 20.00 అదనం)


ప్రతులకు :

పి. సీతారాముడు, 18-9-105, మానేపల్లి వారి వీధి, భీమవరం - 534 201,

ప.గో. జిల్లా. ఫోన్ నెం. : 08816 - 234615, 99853 33039




మేడమ్ బ్లావెట్స్కీ

# ప్రాక్టికల్ థియాసఫీ

## దివ్యజ్ఞానపు జీవిత విధానము


కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

ప్రాక్టికల్ థియాసఫీ

ఎడిటర్ : గురు సీతారామ్

పునర్ముద్రణ :
24.8.08 (జన్మాష్టమి)

వెల : రూ. 30-00

ప్రతులకు :
పి. సీతారాముడు,
18-9-105,
మానేపల్లి వారి వీధి,
భీమవరం - 534 201, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 08816 - 234615
99853 33039

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం

ప్రింటర్స్
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం



# ప్రాక్టికల్ థియాసఫీ

## దివ్యజ్ఞానపు జీవిత విధానము

మాస్టర్ ఇ.కె. గా పిలువబడే కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యగారు
మేడమ్ బ్లావెట్స్కీ జన్మదినం మరియు తమ జన్మదినం కూడా అయిన
ఆగస్టు 11 న ఇచ్చిన ఉపన్యాసము

నాలోన గల వెల్గు నా పరిసరముల
వారి రూపమున గన్పట్టుగాక !
నా యుచ్చరించెడి నాద మా వెల్గుగా
వినిపించి కనిపించి వెలయుగాక !

నాలోన వెలుగుల నేలు నిశ్శబ్దంబు
ప్రేమగా సాక్షాత్కరించుగాక !
మా కంఠ శబ్దాల చీకట్లు వెల్గుగా
కఱగించి యది మమ్ము కలుపుగాక !

తెలివికిని సద్గుణమ్ముల బలము గూర్చి
నా ప్రభాళిక విశ్వ ప్రభాళికగను
వ్యాప్తమై విశ్వమూర్తి రూపంబునందు
నిలుచుగావుత శాశ్వత నిలయమగుచు !

మాస్టర్ ఇ.కె.

# ప్రాక్టికల్ థియాసఫీ



కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

మెడలో పుష్పమాల వేశారు అంటే ఆజ్ఞాపించారు అని అర్థం. సభాముఖంలో పెద్దలు పెద్దదికాని, చిన్నదికాని పుష్పమాల వేసినప్పుడు వెంటనే తీసేయటం అనేది మన ప్రాచీన సంప్రదాయం కాదు.

అందుచేత మీ అనుమతి పొంది నేను కొంచెం విశ్రాంతి కోసమని ఈ దండ ఆ ప్రక్కన పెట్టుకుంటాను.

❀ ఇక్కడకు వచ్చిన మీ అందరి రూపములలో ఏ క్షణానికి ఆ క్షణం నా కార్యక్రమాలు నిర్ణయం చేసి, నిర్వహణం చేస్తూ జరుగుతూవుంటాయి.

-- నేను ఎరిగిన జీవితం ఇంత వరకూ అలాగే జరిగింది.

-- నా కార్యక్రమం ఇంత వరకూ కూడా అలాగే జరిగింది, ఇప్పుడు కూడా అలాగే జరుగుతుంది.

"అంటే, మీకు ఒక ప్రోగ్రామ్ లేదా?" అని మీరు అడగవచ్చు.

ఉన్నదిగా!



శ్రీ ప్రోగ్రామ్ అనేది పరిసర ప్రాంతములలో ఉన్నటువంటి సజీవ విగ్రహముల రూపంలో ఉన్న వాసుదేవుడు నిర్వహణం చేస్తూ వుంటాడు అనేటటువంటిది నా అనుభవం.

❀ ఇది వాసుదేవ ఉపాసనగా భాగవతంలో చెప్పబడినటువంటి విషయం.

-- దాంట్లో నేను ఈ రోజు వరకూ ఎవరి చేత మిస్‌లీడ్ చేయబడటం కాని, అకార్యకరణంకాని, కాలహరణంకాని ఏదీ జరగలేదు.

-- సకాలమునకు పనులు సానుకూలము చేయుట జరుగుతూవున్నది.

అట్టి వాసుదేవుని సజీవ విగ్రహములనే ఈనాడు కూడా ఇక్కడ నేను చూస్తూ, నా కర్తవ్య నిర్వహణను వాసుదేవుని ఎడల నేను చేస్తూవుండటం అనేటటువంటి ఒకటే పని నేను చేస్తున్నానుకాని, ఇన్ని పనులు నేను చేయటంలేదు.

ఎక్సర్‌సైజ్ విశేషంగా ఉండవచ్చును. కాని ఎప్పుడూ కూడా ఆన్సర్ ఈజ్ సింపుల్.

చేతులు ఎందుకిచ్చారు, ఎవరిచ్చారు అనే ప్రశ్న పనీ పాటా లేనివాడికి వస్తుంది.

❂ అప్పుడు దేవుడు ఇచ్చాడని ఒకడు, లేదు, దేవుడు ఇవ్వలేదని ఒకడు, ప్రకృతి ఇచ్చిందని ఒకడు!

-- వీళ్ళందరూ కూడాను those who think on to refuse to do, వాళ్ళకొస్తుంది.

-- అంటే, ఆస్తికులు, నాస్తికులు అనే వ్యర్థజీవులకు మాత్రమే చేతులు ఎవరు ఇచ్చారనే ఆ ప్రశ్న వస్తుంది.

చేతులు ఇవ్వబడ్డాయి అని మనకు తెలుసు. ఎందుకంటే, పని చేయటానికి.

**ఎవరి పని చేయటానికి అంటే,**

మన పని మనం చేసుకునేందుకు అని అనిపించవచ్చు.

కానీ ప్రకృతిలో ఉన్న ధర్మం, లా ఆఫ్ నేచర్ చూసినట్లయితే, ఏ చేతిని ఆ చేయి క్లీన్ చేసుకోలేదు.

**ప్రకృతి దాని ద్వారా ఏం చెప్తోన్నది?**

ఒకరి పనులు కోసం ఇంకొకరికి చేతులు ఇవ్వబడినవి ప్రకృతిలో.

సో పాత్ ఈజ్ సింపుల్,
సొల్యూషన్ ఈజ్ సింపుల్,
ఆన్సర్ ఈజ్ సింపుల్.

❀ కానీ జీవరాశులలో ఈ నరుడు అని చెప్పబడేటటువంటి వాడికి మాత్రం మైండ్ ఈజ్ నాట్ సింపుల్.

-- వుయ్ ఆర్ నాట్ ఇన్ ద హేబిట్ అఫ్ కీపింగ్ ఇట్ సింపుల్.

-- వుయ్ ఆర్ సో ఎక్స్‌పెర్ట్స్ ఇన్ ద అర్ట్ ఆఫ్ మేకింగ్ ఇట్ డిఫికల్ట్.

**ఇంక థియాసఫీ విషయానికి వస్తే,**

❀ మొట్టమొదట మన పురాణాలలో ఏమున్నాయి?

-- వేదములలో ఏమున్నాయి?

-- ఉపనిషత్తులలో ఏమున్నాయి?

అనేటటువంటిది మా చిన్నతనంలో, మేము పెద్దవాళ్ళమయి చదువుకొనే రోజుల్లో మాకు నిజంగా తెలియజేసినటువంటిది ఒక్క థియాసఫీయే కాని, ఇంక ఏదీ కాదు.

⇨ ఈ రోజున నేను వేదార్థాన్ని పది మందికి సమన్వయించి నేను శాసించినా,

-- ఉపనిషత్తులలో ఉన్న అంతర్యామి తత్వాన్ని మీ హృదయంలో సాక్షాత్కరింప చేసినా,

-- పురాణములలో ఉన్నటువంటి వేదమూర్తిని కనులకు కట్టించినా,

-- మూడే మూడు అంచుల త్రికోణంగా కనిపించే ఒకే ఒక కారణం ఉంది.

---

**అందులో ఒకటి,**

థియాసఫీ ఎక్కడ నుంచి ప్రవహించి వచ్చిందో, అలాంటి మేడమ్ హెలెనా పెట్రోవ్‌నా బ్లావెట్స్కీ యొక్క గ్రంథములు నేను చదువుకున్న తరవాతను వేదములలో ఏమున్నది, బైబిలులో ఏమున్నది, ఉపనిషత్తులలో ఏమున్నది, ఖురాన్‌లో ఏమి ఉన్నది, జండ్ అవెస్తాలో ఏమున్నది అనేది నిజంగా తెలిసింది.

అంటే, ఏ మ్యాక్స్ ముల్లరో, వాళ్ళో వ్రాసినట్లుగా మిస్‌లీడ్ చేసి, డిస్‌కార్డ్ చేసి తెలియచేయటం కాకుండా, విషయం విషయంగా నాకు బోధపడటం మొదలు పెట్టిన తరవాత ఆమె అనుగ్రహం చేత



ఇప్పటికి 30 సంవత్సరాలు నడిచినాయి.

❀ ఐ ఫైండ్ నో రీజన్ వై ఐ షుడ్ ఛేంజ్ మై ఒపీనియన్స్ ఎబౌట్ దోజ్ బుక్స్.

**ఆవిడ ఒక మాట చెప్పింది,**

"ఈజ్ థియాసఫీ ఈజ్ ఏ రెలిజియన్?" అని ఆవిడను ప్రశ్నించారు. ప్రశ్నిస్తే,

❀ "ఇట్ మేక్స్ యూ అండర్‌స్టాండ్ యువర్ రెలిజియన్ బెటర్" అని ఆవిడ సమాధానం ఇచ్చింది.

❀ అయితే దురదృష్టవశాస్తు మానవజాతి విలువైన విషయాన్ని పూటి మాటికి పోగొట్టుకోవటంలో నేర్పరితనము కలిగినటువంటిది.

-- ఇది సహస్రాబ్దాల నుంచి మనం ఎరిగివున్న విషయమే.

❀ థియాసఫీ కూడా థియసాఫికల్ సొసైటీ చేతిలోపడి భ్రష్టమైపోయింది.

-- థియసాఫికల్ సొసైటీ కూడా ఒక నెల రోజులు మద్రాస్‌లో, అడయారులో మూతపడినది.

---

**ఎందుకంటే,**

శాశ్వత సత్యము, సనాతన ధర్మము మతములు అనేటటువంటి వాటిలో పడి భ్రష్టము ఎలా అయిపోతూ ఉంటుందో,

అదే విధంగా హిందూమతము, క్రైస్తవ మతము, మహమ్మదీయమతము అనేటటువంటి దాంట్లో సనాతన ధర్మము, మానవ ధర్మము, శాశ్వత ధర్మము అనేటటువంటిది, హక్కుల కోసం దెబ్బలాడుకునే ఛీప్ మైండ్స్ మధ్యన ఎలా దాగి గ్రహణం పట్టబడి ఉంటుందో,

అలాగే ఇది కూడా జరిగింది.

ఈనాడు థియసాఫికల్ సొసైటీస్‌లో ఆమె వ్రాసిన గ్రంథాలు కాని, ఆమె ప్రియ శిష్యులు, అనుయాయులు, సహచరులు అయిన అనిబిసెంట్, కల్నల్ అల్కాట్, సి.డబ్ల్యు. లెడ్‌బీటర్, విలియమ్ రూత్ వెల్స్, రాబర్ట్ బొవిన్ మొదలైనటువంటి వాళ్ళు తమ జీవితాల్ని తమకు ఏం కావాలి అనే పాయింట్ లేకుండా నిశ్శేషంగా సమర్పణ చేసి ఆమెతో తిరిగినటువంటి అలాంటి వాళ్ళ గ్రంథాలు కాని, వాటిల్లో

ఏం ఉన్నది అనికాని తెలియనటువంటి అమాయకులు ఇప్పుడున్నటువంటి వాళ్ళలో నూటికి 90 మంది సోకాల్డ్ థియాసఫిస్టులు.

❋ ఈ మాట అన్నానని ఏమీ అనుకోకండి. అనుకున్నా సత్యం ఇదే కనుక మీరు ఎటు తిరిగి చూసినా మీ దగ్గర అదే మిగుల్తుంది.

♠ కనుక నేను హిందువు అయ్యుండి కూడా థియాసఫిస్టుని అవటం కాదు,

-- థియాసఫిస్టుని కాగలిగాను కాబట్టే హిందువుని కాకుండా రక్షింపబడి సనాతన ధర్మానికి చెందిన వాడిని అయినాను.

♣ ఐ యామ్ సేవ్‌డ్ ఫ్రమ్ హిందూయిజమ్, ఆర్ క్రిస్టియానిటి, ఆర్ ముస్లిమిజమ్.

-- విత్ ప్రైడ్ ఐ సే ఐయామ్ నాటే హిందూ.

-- బికాజ్ ఐ బిలాంగ్స్ టూ ద హ్యూమన్ వేల్యూస్ ఆఫ్ ద సనాతన ధర్మ.

---

ఇది ఒక విప్లవం అనండి, ఒరిజినల్ నుండి సంతరింప చేసే ప్లవం అనండి, ఏదైనా సరే నాకు అంటినటువంటిది మేడమ్ బ్లావెట్స్కీ నుండి. ఈ రోజు ఆ జగన్మాతృ స్వరూపిణి యొక్క జన్మదినం. ఈనాడు ఆమె యొక్క కృప మనందరికి కలిగినదని చెబుతున్నాను. అది ఒకటి.

**రెండవది,**

అపారమైనటువంటి కొన్ని వేల జన్మల పుణ్యఫలం.

జన్మలు అనేవి ఉన్నాయో లేవో తెలిసిన పెద్దవాణ్ని కాదు నేను. ఉన్నాయని కొందరు, లేవని కొందరు చెబుతున్నారు. దానితో నాకు సంబంధం లేదు.

❋ ఇప్పుడున్నటువంటి జన్మను సార్థకపరుచుకునేందుకు కాలాన్ని మనం సద్వినియోగం చేసుకుంటే చాలని మాత్రమే నమ్మేటటువంటి వాడిని.

ఉన్నట్లయితే జన్మలు, వాటి గురించి స్పెక్యులేషన్ చేసి, టైమ్ వేస్ట్ చేసుకుని, ఇప్పుడున్నటువంటి టైమ్ కాల్చుకుని, పూర్వ జన్మలో మనం ఎవరు అనేటటు



వంటి దాని గురించి మన టైమ్ తగలబెట్టుకుని, ఐయామ్ నాట్ సో అన్ ప్రాక్టికల్.

❋ ఈ జన్మ ఉందని మాత్రం నాకు తెలుసును,

-- దట్ మచ్ ఐయామే మెటీరియలిస్ట్.

ఒకవేళ ఈ జన్మలు కనుక ఉన్నట్లయితే ఎక్కడెక్కడ్నుంచో, ఎక్కడెక్కడ్నుంచో అపారమైనటువంటి పుణ్యఫలంచేత ఏ తండ్రికి కుమారుడనై పుట్టానో ఆయన రెండవవారు, అనంతాచార్యులవారు.

- చిన్నతనంలో ఆయన మాకు ఏ రకమైన ఎడ్యుకేషన్ కావాలని కోరారో,

-- ఆ ఎడ్యుకేషన్ ఇచ్చినటువంటి కొద్ది మందిలో ఒకరు.

⊕ మా పిల్లలకి ఈ ఎడ్యుకేషన్ కావాలి, ఈ ఎడ్యుకేషన్ అక్కర్లేదు అని ఆశించే తల్లితండ్రులు చాలా అరుదు.

☹ పిల్లవాడు పుట్టగానే, మరి ఏమీ అనుకోకండి! కుక్కకీ పిల్లలు పుడతాయి, పందికీ పిల్లలు పుడతాయి, మనిషికీ పిల్లలు పుడతారు.

-- వాళ్ళను కాన్వెంట్‌లో వేసి మన డ్యూటీ అయిపోయిందనుకునే తల్లితండ్రులు,

-- ఇంట్లో ఎవరికైనా జబ్బుగా ఉంటే ఆస్పత్రిలో పారేసి మన డ్యూటీ అయిపోయిందనుకునే బంధువులు ఎంత ఆత్మద్రోహులో, వాళ్ళు ఎంత పర్సంటేజి ఉన్నారో మనకు తెలిసినదే.

అట్లాంటివి కాకుండా మా అదృష్టం బావుండి ఇలాంటి తండ్రికే మమ్మల్ని పుత్రులుగా పుట్టించటం అనేది ఏదన్నా ఒక కాజ్ ఉన్నట్లయితే ఇంత మటుకు దాని వేల్యూ నేను ఊహించలేకపోతున్నాను, ఈ జన్మదినం నాడు కూడాను.

- మా నలుగురు అన్నదమ్ముల్ని ఎడ్యుకేషన్‌కి ఆయన స్కూల్‌కి పంపలేదు.

**ఎందుకంటే,**

నేను ఎడ్యుకేషన్ అని అనుకుంటున్నది అది అక్కడ లభించటంలేదు కనుక ఐయామ్ నాట్ సేటిస్ఫైడ్.

కానీ ఇంకొకళ్ళని ఇది చెడ్డ ఎడ్యుకేషన్ అని అనటానికి నాకు హక్కు లేదు. బట్ ఐ సేవ్డ్ మై సన్స్ ఫ్రమ్ ద సోకాల్డ్ ఎడ్యుకేషన్ అని మా నాన్నగారు చెప్పారు.

- మమ్మల్ని అట్లాగే పెంచారు.
- -- ఆయన ఏది ఎడ్యుకేషన్ అని అనుకున్నారో, అది మాకు ఇచ్చారు. దాంట్లోనే పోషించారు, దాంట్లోనే పెంచారు.
- దాన్నే నేనూ నిర్వహణం చేస్తూ, మా పిల్లల్ని కూడాను మేము ఏదైతే ఎడ్యుకేషన్ అని అనుకున్నామో అది మాత్రమే మా పిల్లలకి ఇస్తున్నాము.
- -- నేనూ చేస్తున్నటువంటిది మనసారా అదే. ఈ రోజు వరకు చేస్తున్నది అదే. ఇది రెండవది.

---

వేదవేదాంగాలు దగ్గర్నుంచి, ఆయుర్వేదం దగ్గర్నుంచి, జ్యోతిశ్శాస్త్రాలు దగ్గర్నుంచి, ఖగోళం దగ్గర్నుంచి, అనేక సిద్ధాంతముల దగ్గర్నుంచి, షడ్దర్శనముల దగ్గర్నుంచి, వారి పాదాల దగ్గర్నుంచి మహా ప్రవాహముగా వస్తూ వుంటాయి. ఒక సెలయేరు ప్రవహించబడుతూ ఉంటే క్రిందన ఒక పంచపాత్రో, రాత్రిప్పోపెడితే నీళ్ళు ఎన్ని నిలుస్తాయో, అలా నిలిచినంత నిలిచింది మాకు వాళ్ళ దగ్గర్నుంచి వచ్చినటువంటిది.

ఆ నిలిచిన దాంట్లోదే అక్కడా, ఇక్కడాను కొద్దికొద్దిగా అయిపోతుందేమో అనే భయంతో కాస్త బయటికి తీస్తూ తీస్తూ కొంచెం మాటల చమత్కృతితో దాంట్లో కులుకుతూ చణుకుతూ వేస్తూ ఉన్న వాళ్ళం.

అక్కణ్ణుంచి వచ్చేది మాత్రం అది మహా జాంఘుర్యురి. అది అజరామరమైన విషయం. అయిపోతుందనే భయం లేదు. కాని మేము ఇమిడించుకున్నది మాత్రం, ఎంత అక్కణ్ణుంచి తెచ్చుకోగలిగాము, ఎంత అంటగలిగింది అనేది నాకు ఈనాటికీ బోధపడిన విషయం కాదు. ఇది రెండవది.



**మూడవది,**

నా ఐదవ సంవత్సరంలో మొట్టమొదటగా ఎ.బి.సి.డి.లు చదువుకుంటూ ఉండంగా ఒక పుస్తకం మీద పెద్ద అక్షరాలు, మూడు అక్షరాలు అచ్చువేసి ఉంటే చూశాను, సి. వి. వి. అనే ఇంగ్లీషు అక్షరాలు. అవి క్రొత్తగా ఆల్ఫాబెట్స్ నేర్చుకుంటోన్న రోజులు కనుక పెద్దగా చదివేశాను సి.వి.వి. అని.

- అప్పుడు మా నాన్నగారు తొడ మీద కూర్చోపెట్టుకుని ఆ పుస్తకాన్ని చూపిస్తూ, ఇది ఒక మహాసిద్ధుని యొక్క పేరు, వారి మార్గంలో ఉన్నవాళ్ళు దీన్ని మంత్రం క్రింద ఉపాసిస్తూ ఉంటారని చెప్పి, ఆ పేజీ తిప్పి లోపల ఒక ఫొటో చూపించారు.

అది ఐదవ సంవత్సరం. ఆ ఐదవ సంవత్సరం దగ్గర్నుంచి 20 వ సంవత్సరం దాకా మళ్ళీ ఆ సి.వి.వి. యెడల గ్రహణం పట్టింది. తరవాత ఆశ్చర్యకరంగా మళ్ళీ అనుసంధానం అయినది.

- నాటి నుండి నేటి వరకు నేను పొందుతున్న దైనందినమైన కార్యక్రమముల యొక్క ప్రచోదనము నందు వాతావరణమున ఆయనే వాసుదేవుడై ప్రవహించి, నన్ను "ఇది ఇలా చెయ్, ఇది ఇలా ఉండు, ఇప్పుడు విశాఖ పట్నం వెళ్ళు, లేకపోతే శ్రీశైలంలో ఉండు" అని ఆయనే చెపుతూ వుంటాడు. చెబుతూ వున్నాడు.
- -- ఈనాడు కూడా ఆయనే చెపుతూ ఉన్నాడు.

---

- ఈ సి.వి.వి. అనేటటువంటి వెలుగు నుండి 30 సంవత్సరాల క్రిందట ఒక రొగ్గానం జరిగింది.
- -- "నాకు ఇది కావలెను అని నోరు తెరచి నువ్వు ఎవర్నీ ఎన్నడూ అడక్కుండా నన్నే అడగటం పెట్టుకున్నావంటే నీకు లేనిది అంటూ లేదు" అన్నారు.
- ఆ రోజు నుంచీ ఈ ఎక్స్‌పెరిమెంట్ మొదలెట్టాను. ఈ రోజు వరకూ కూడా ఐ ఫైన్డ్ నో రీజన్ టూ రిగ్రెట్.

నాకు ఉద్యోగం దగ్గర్నుంచీ కూడా, నేను అప్లికేషన్ పెట్టకుండా ఆంధ్రా యూనివర్శిటీవారు ఇచ్చారు.

నాకు తన హోమియోపతీకి కావాలి అని చెప్పి మా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ చేత కాగితం పెట్టించి, మా ప్రిన్సిపాల్‌గారు రికమెండ్ చేయించి, సిండికేట్ మీటింగ్ జరుగుతుంటే అక్కడ కూర్చుని అపాయింట్‌మెంట్ ఆర్డర్ నాకు పంపించారు.

ఏదైనా సరే అలాగే జరిగింది.

**ఎందుకు జరిగిందంటే,**

ఆయన చేసినటువంటి వాగ్దానానికి నేను భంగం చేయకుండా జాగ్రత్తగా ఈ రోజు వరకూ పట్టుకొస్తున్నాను.

- నాకు ఇది కావాలి అని ఇంకెవర్నీ అడిగిన రోజు ఈ 30 సంవత్సరాలలో లేదు.
- -- వారి దయ వలన ఇకపైన కూడా ఉండకుండుగాక అని ఈ జన్మదినం నందు నేను కోరుతూ ఉన్నాను.

అయితే ఇది గర్వం కాదు.

**ఆయన ఒకటే చెప్పారు,**

- "నీకేం కావాలి అని ఎదుటివాడ్ని అడిగేటప్పటికి వాళ్ళకి ఇవ్వగలిగినటువంటి శక్తి నీకు వస్తుంది,

యూ విల్ బీ ఏ మాస్టర్.

-- నాకు ఇది కావాలి అని అడిగేటప్పుడు

యూ విల్ బీ ఏ బెగ్గర్,

బీ ప్రిపేర్డ్ టూ బీ కాల్డ్ ఏ బెగ్గర్"

అని రెండు ముక్కలు చెప్పారు.

- ఈ రెండవది నీకు కావాలంటే నువ్వు అడుక్కోవచ్చు. ఆ మొదటిది నీకు కావాలి అంటే నీవు ఇవ్వవచ్చు.
- -- ప్రతీవారూ కూడా ఈ రెండింటిలో ఏది అవలంభిస్తే అది అయిపోతారు, దటీజ్ ద అల్టిమేట్ ట్రూత్.

బట్ ద ఫ్యూపుల్ ఇన్ ద మెజారిటీ ఆర్ నాట్ ఏబుల్ టూ హేవ్ ఫెయిత్ ఆన్ ఇట్ అని చెప్పారు. అంచేత వాళ్ళకు అండర్‌స్టాండ్ కావట్లేదు, ఎవరు ఫాలో అయినా ఇది అల్టిమేట్ ట్రూతే అని చెప్పారు.



- సరే, ఎవరికి ఏనాడు ఫెయిత్ దాని యందు కలుగుతుంది అనేది వారి వారి యొక్క గురువు అనుగ్రహం తప్ప అంతకంటే ఇంకేమీ కాదు.
- -- ఇది సైకాలజీ కాదు, రేషనల్ థింగ్స్ కాదు, రీజన్ కాదు, ఏమీ కాదు ఇది.
- -- అది ఎవల్యూషన్‌కి సంబంధించిన విషయం.
- ఆధ్యాత్మికమైనటువంటి పరిణామం జీవికి ఏనాడైతే వస్తుందో, ఆనాడు దీని మీద విశ్వాసం కలుగుతుందని చెప్పి వారు చెప్పారు.

ఈ మూడింటికి సంబంధించినది కనుక, దాంట్లో థియాసఫీ ఒక ఏక ముఖం కనుక ఈ మూడింట్లో నేను థియాసఫీ ప్రకారం ఈ జీవితాన్ని నడుపుతున్నాను.

- ☺ ఈనాటికీ కూడా ఐ యామ్ వెరీ గ్లాడ్ టూ ఎక్స్‌ప్రెస్ ఏజ్ ఏ థియాసఫిస్ట్.
- ☹ అంటే, థియసాఫికల్ సొసైటీ మెంబర్ని మాత్రం నేను కాను.
- -- అయివుంటే వాళ్ళందరికీ పట్టిన గతే నాకు కూడా పట్టి ఉండేది.

అంటే థియాసఫీలో ఉన్న పుస్తకాలు చదువుకోకుండా ఉండటం, ఆ థియసాఫికల్ లైబ్రరీలో ఉద్యోగం చేస్తూ కూడా ఆ పుస్తకాలకు బూజుపట్టి సాలె పురుగులు మాత్రమే అవి చదువుకుంటూ ఉంటే మనం కునికిపాట్లు పడుతూ లాడ్జిలో కూర్చుని ఉండటం, ఇది జరిగి ఉండేది.

న్యూయార్క్‌లో థియసాఫికల్ సొసైటీలో సీక్రెట్ డాక్ట్రిన్ మీద 3 రోజులు లెక్చర్ ఇమ్మని అడిగారు. అడిగితే, అక్కడ సీక్రెట్ డాక్ట్రిన్ ఎవరు చదివారు అని అడిగితే, అక్కడ కూడా ఎవ్వళ్ళూ చదవలేదు.

థియసాఫికల్ సొసైటీ మెంబర్స్ అంటే అన్ని చోట్లా ఒకలాగే ఉంటారు.

- క్రైస్ట్ ఫాలోయర్స్‌కి, క్రిస్టియన్స్‌కీ ఏ తేడా అయితే ఉందో,
- -- సనాతన ధర్మాన్ని ఫాలో అయ్యేవాడికి, హిందువుకీ ఏ తేడా అయితే ఉందో,
- -- మహమ్మద్ బోధలు ఎరిగిన వారికి, మహమ్మదీయుడికీ ఏ తేడా అయితే ఉందో,
- -- థియాసఫిస్ట్‌కీ, థియసాఫికల్ మెంబర్‌కీ కూడా అదే తేడా ఉంటుంది.
- -- ఎప్పుడూ తప్పదది.

అప్పుడు నేను చెప్పాను, "మీరు ఎవరూ చదవలేదా ఆవిడ వ్రాసిన గ్రంథం?"

"చదవలేదు" అన్నారు.

- కనీసం ఈ ఒక్క విషయంలో అయినా మా ఇండియన్స్ మీ అంత గొప్పవాళ్ళు, అమెరికన్స్ అంత గొప్పవాళ్ళు.
- -- ద థియసాఫికల్ సొసైటీ మెంబర్స్ ఆఫ్ ఇండియా ఆర్ ఆల్సో యాజ్ గ్రేట్ యాజ్ యువర్ అమెరికన్ మెంబర్స్, బికాజ్ దే టూ డోన్ట్ రీడ్ ఇట్ అని చెప్పాను.

ఈ కారణం చేత నేను హిందువుని అయ్యుండీ థియాసఫిస్ట్‌ని అవటం కాదు. థియాసఫిస్ట్‌ని అవటం చేత హిందువుని కాకుండా సేవ్ అయ్యాను.

ఇది చాలా సంతోషంగా నేను చెప్తున్నాను ఈ విషయం.

- అంటే నిద్దట్లో కలలో లేపి అడిగినా "నువ్వు హిందువువా?" అని అడిగితే,
- -- "కాదు" అనే సమాధానమే నా దగ్గర నుంచి వస్తుంది.



***మూడవది,***

- ఆయుర్వేదం తండ్రిగారి దగ్గర్నుంచి ఆపాదమస్తకం నేర్చుకుని కూడాను హోమియోపతి ఫాలో అవ్వటం ఆశ్చర్యమే.

***కారణం,***

ఆయుర్వేదానికి సంబంధించినటువంటి, దానికి అయ్యే వ్యయ ప్రయాసలు కాని, ఖర్చులుకాని, దానికి పడేటటువంటి పథ్యపానములుకాని, దానికి కావలసిన ఉపచారములు కాని ఎవరైనా చేయించుకుని జరిపించుకుంటాం అనే వి.ఐ.పి.లు ఎవరైనా ఉంటే వారికి నేను ఎక్స్‌క్లూజివ్‌గా ఆయుర్వేద వైద్యమే చేయిస్తాను.

కానీ ఎవరికైతే ఈ దేశంలో ఇన్‌ఫ్లుయెన్స్ కాని, మనీ కాని లేకపోతే వాళ్ళకి మెడికల్ ఎయిడ్ తిన్నగా జరగనటువంటి దేశంలో మనం ఉన్నాం.

మర్చిపోకూడదు ఆ విషయం.

- అలాంటి వాళ్ళ కోసం నేను వచ్చాను.

నేను మందు ఇవ్వాలంటే కాస్టలీయెస్ట్ మెడిసిన్స్ ఇవ్వటానికి నా దగ్గర కమర్షియల్ మోటివ్స్ లేవు. ఐ కాన్ట్ స్పాన్సర్ ద సేల్స్ ఆఫ్ ఏ ప్రాడక్ట్, బికాజ్ ఐ యామ్ నెవర్ అబ్లైజ్ టూ ఎనీ మెడికల్ ఏజన్సీ.

తరవాత నేను వైద్యప్రక్రియ చదువుకొనటం కోసమని చెప్పి కొన్ని వేలు ఖర్చుపెట్టినటువంటి వాడిని కాను, పెట్టగల తాహతు కూడా చిన్నప్పటి నుంచి ఈరోజు వరకు ఉన్నటువంటి వాడిని కాను.

సీట్లు సాధించుకొనటం కోసం అని చెప్పి డొనేషన్ల పేరుతో లంచములు ఇవ్వగలిగిన వాడిని కూడా కాను. అవేవీ లేకుండా చాలా చీప్‌గా హోమియోపతి కొట్టేశాను. కనుక నేను మళ్ళీ డబ్బు చేసుకోవలసిన మోటివ్స్ నా దగ్గర ఏమీ లేవు ఈ వైద్యంలో.

అంచేత నేను మెడికల్ ప్రాక్టీస్ పెట్టి నా బావమరిది చేత మెడికల్ స్టోర్స్ ఎదురుగుండా పెట్టించి, ఇరవయ్యో, పాతికో డ్రగ్స్ ప్రిస్క్రిప్షన్స్ వ్రాసి, ఇలాంటివి చేయవలసిన గతి నాకు పట్టలేదు.

అందుకని ఆ మోటివ్ లేదు.

***నాకు ఒక్కటే మోటివ్,***

చెట్టు క్రింద గొడ్లతో పాటు, కుక్కలతో పాటు, గేదెలతో పాటు, ఆవులతో పాటు, మానవుడు కూడా ప్రసవిస్తూవుంటే, అలా జరిగిపోతూ ఉన్న దేశం మనది.

- గత రెండు మూడు శతాబ్దాల నుంచీ ఈ దుర్దశ పట్టింది మన దేశానికి. ఈ రోజు కూడా అలాగే ఉంది.

- కానీ, వుయ్ ఎడ్యుకేటెడ్ ఆర్ నాట్ ఎవాల్వ్‌డ్ ఎనఫ్ టూ అండర్ స్టాండ్ దోజ్ థింగ్స్.

మనం ఎడ్యుకేషన్ అనేటటువంటి దొంగ పేరుతో, లిటరసీ అనేటటువంటిది సంపాయించుకుంటున్నాం.

- లిటరసీ ఈజ్ బీయింగ్ సోల్డ్ అండ్ పర్చేజ్డ్ ఇన్ ద ఫాల్స్ నేమ్ ఆఫ్ ఎడ్యు కేషన్.

- వుయ్ డోన్ట్ నో హౌ టూ బిహేవ్ విత్ అవర్ పూర్.

-- దెన్ హౌ కెన్ వుయ్ విత్ వాట్ డర్టీ చీక్ అండ్ ఫేస్ వుయ్ కాల్ దిస్ ఎడ్యుకేషన్?

---

కాదని కోప్పడి మీరు చేయగలిగిన సమాధానం మీ దగ్గిర ఏమీ లేదు. మందు కొనుక్కోలేదు వాడు. ఇంటి దగ్గరకు వెళ్ళి డాక్టర్‌తో ఇంటర్వ్యూ చేసొస్తే తప్ప బెడ్ దొరకదు కదా పెద్ద పెద్ద సిటీస్‌లో గవర్న మెంట్ హాస్పటల్స్‌లో.

ఇంటి దగ్గరకు వెళ్ళి డాక్టర్‌తో మాట్లా డగల తాహతు లేనివాడు, ఎవరి చేతనో ఫోన్ చేయించటం చేతకాని వాడు, వాడికి మందు ఎట్లా? అంటే నేను, నాతో పాటు తయారైన వాళ్ళు ఈ డిస్పెన్సరీలు ప్రారం భం చేశాం.

- నా జేబులో ఉన్న ఐదు రూపాయలు వేసి హోమియోపతి మందు కొన్నాను మొట్టమొదటి రోజున.

**ఎందుకంటే,**

నా కొడుక్కి ఈ జబ్బు నయం కాదు, వీడు ఇలా ఉంటే ఎప్పుడో అప్పుడు రాలిపోతాడు అని చెప్పినటువంటి కేసును ఇంత మెడికల్ ఎడ్యుకేషన్, ఎకడమిక్ ఎడ్యుకేషన్ పెద్దది ఉండి కూడా హోమి యోపతితో నా చేతితోనే నేను క్యూర్ చేసు కోవలసి వచ్చింది.

- ఎవరినైతే నా చేతితో నేను బలవం తాన క్యూర్ చేసుకోవలసి వచ్చిందో, ఆ చేత్తో ఆ కుర్రవాణ్ణి ఈ రోజున పూర్తిగా 24 అవర్స్ హోమియోపతీకి డెడికేట్ చేశాను.

దటీజ్ యువర్ టీచర్, ఇ.వి.యన్. ఆచార్య. నేనే ఆయన్ని తయారు చేశాను.



- అంటే నా ద్వారా ఎంచుకొని జరగవల సినటువంటి ఒకానొక పాజిబులిటీ అని పిలవబడే దానిని భగవంతుడు తయారుచేశాడు.

కొంటే కాస్ట్‌లీ మెడిసిన్ కొనకూడదు, వేల్యూబుల్ మెడిసిన్ కొనాలి. అంచేత హోమియోపతీకి వచ్చాను.

- బికాజ్ ఐ డోన్ట్ బిలీవ్ ఇన్ కాస్ట్‌లీ థింగ్స్ ఐ బిలీవ్ ఓన్లీ ఇన్ వేల్యుబుల్ థింగ్స్.

-- ఐ డోన్ట్ బిలీవ్ ఇన్ గ్రేట్‌నెస్, ఐ బిలీవ్ ఓన్లీ ఇన్ యూజ్‌ఫుల్‌నెస్ అండ్ యుటిలిటీ దట్సాల్.

లైఫ్ మొత్తం మీద మహత్తర కార్య సాధనలు చేసినవారు, అత్యాశ్చర్యకరమైన విషయములు ఉండవచ్చు. నాకు వాటి మీద ఒక కేశలేశమైన గౌరవం కూడా లేదు అనాడు కాని, ఈనాడు కాని.

ఎవరికైనా ఏదైనా ఉపయోగిస్తుంది ఈ వస్తువు అంటే, దాని యందు ఆ ఉపయోగాన్ని బట్టి ఉన్న గౌరవం,

- అంటే మోస్ట్ యూజ్‌ఫుల్ అండ్ ఎక నామిక్ ఇన్ ఇట్,

దాన్ని నేను గౌరవిస్తాను. అందుకని నేను హోమియోపతీకి రావలసి వచ్చింది.

ఆయుర్వేద వైద్యం చేయించుకోగలి గిన స్థితిలో ప్రజలు ఉన్నట్లయితే, ఈ రక మైనటువంటి వైద్యానికి ఈ రోజుల్లో వెళ్ళి వుండే వాళ్ళు కాదు, ఇంతగా డిసీజెస్ మల్టి ప్లయి అయివుండేవి కాదు దేశంలో.

అందుకని ఆ కారణాల చేత నేను ఆయుర్వేదం చేయటానికి వీలు లేదు. ఈనాటికీ నా చేత ఆయుర్వేద వైద్యం చేయించుకోగలిగే వాళ్ళకి నేను చేస్తూనే ఉన్నాను. దానికి మందులు కూడా వాళ్ళే తయారు చేయించుకోవాలి. లేకపోతే మెద్రా స్‌లో ఉన్న ఫార్మశీ లాంటి వాటిల్నుంచి తెప్పించుకోవాలి. వాళ్ళ ఉపచారాలు, తలంట్లు మొదలైనవి వాళ్ళ ఖర్చులు పెట్టి వాళ్ళు పోయించుకోవాలి. దానికి ఎడ్వ యిజు, ట్రీట్‌మెంటు మాత్రం వీళ్ళకి ఎలా చేస్తానో వాళ్ళకీ అలాగ ఫ్రీగా చేస్తాను.

ఐ నెవర్ బెగ్ ఎనీ థింగ్ ఫ్రమ్ దెమ్.

ఈ కారణంచేత నేను హోమియో పతి తీసుకున్నాను. అంటే మాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ ప్యూపుల్‌కి సర్వీస్. మినిమమ్ కాస్ట్ అండ్ మాగ్జిమమ్ వేల్యూతో ఉండి, ఈ రోజున మనకు దొరికినటువంటి ఈ హోమియోపతిని భగీరధుడు గంగను సాధించినట్టు శామ్యూల్ హానిమన్ అనే ఆయన సాధించాడు.

✽ వ్యాధి దేహమునందు ఉంటుంది అనే టటువంటి అన్‌సైంటిఫిక్ స్టేట్‌మెంట్‌ని తుడిచి వేసిన మొట్టమొదటి వాడు హేనిమన్.

-- వ్యాధి మానవుని యందు ఉంటుంది, దాని వలన శరీరానికి వ్యాధితము అయినటువంటి స్థితి వస్తుంది అని నేర్పాడీయన.

అది నచ్చిన తరువాత ఇంక మిగిలిన సిద్ధాంతాలు నచ్చటానికి అవకాశం లేదు. అందుకని ఇది రెండవ కారణం.

---

*ఇక మూడవది,*

✽ నాకు ఏదన్నా ఉపయోగించేటటు వంటి విషయం ఏ దేశంలో అయినా, ఏ ఊర్లో అయినా కనిపించినట్లయితే దానిని గురించి పదిమందికీ చెప్ప టం.

☹ అది నాకు ఉపయోగిస్తుంది కాబట్టి నా ఊర్లోవాళ్ళని, నా రాష్ట్రంలో వాళ్ళని ఆ చుట్టుప్రక్కలకు రాకుండా ఆ అడ్రస్ తెలియకుండాచేసి,

-- ఆ విధంగా మనం తెలుగు వాళ్ళం అనిపించుకుంటాం.

కాని ప్రక్కన ఇంకొక జాతి ఉంది.

వాళ్ళు ఇది ఉపయోగంగా ఉన్నది, ఇక్కడ ఇంకొక పదిమందికి నడుస్తుంది అన్నప్పుడు వాళ్ళ వాళ్ళని చక్కగా అక్కడకి చేర్చి పిలిచి ఏర్పాటు చేస్తారు,

అది అరవజాతి.

ఆ మంచిని మనం శ్రమపడి నేర్చు కుందాం అని గూడకట్టు నేర్చుకున్నాం.

*అదే మనవాడయితే ఏం చేస్తాడంటే,*

వీడి క్లాస్‌మేట్‌లకి కాని, ఎరుగున్న వాళ్ళకి కాని, చుట్టుపక్కల ఉన్నవాళ్ళకి కాని ఆ అడ్రస్ తెలియకుండా చేస్తాడు.

*ఎందుకంటే,*

వీడు కొడుకులు అందర్నీ అక్కడ ఉద్యోగంలో చేర్పించే వరకూ మిగతావాళ్ళ కి తెలియకుండా ఉండేటట్లు చూస్తాడు.

దటీజ్ ఆంధ్రాస్.

శ్రీ ఎంతో శ్రమపడి దీన్ని పోగొట్టుకోవాలి.

కనీసం గూటకట్టు అయినా కట్టు కుని మనవాళ్ళు పదిమందినీ చేర్చుకుం దాం అని, ఆ అరవం వాళ్ళని అనుకరిద్దాం అని ప్రయత్నం చేస్తున్నాం.

ఇవి కొంచెం సంగ్రహంగా చెప్పినటు వంటి ఈ కారణములు.



ఇంక బ్లావెట్స్కీ గురించీ, ఆమె రచనలను గురించీ సంగ్రహంగా ఒక ఐదు నిమిషాల్లో నేను ఆమె ఏం చేసింది అనే దాని గురించి చెబుతాను.

బ్లావెట్స్కీ, రష్యా దేశములోని పీటర్ అలెక్సివిక్ వాన్‌హాన్ అనేటటువంటి ఆయన కూతురు. ఆయన రిటైర్డ్ మిలట్రీ ఆఫీసరు. గుర్రాల [illegible] ద వాటి మీ[illegible] తిరు గుతూ ఉండే వాడు. పెద్ద దివానం, పెద్ద పెద్ద మేడలు ఉండేవి. గ్రామాలలో పల్లె టూళ్ళలో చాలా ఇళ్ళు ఉండేవి.

అంటే ఏ దేశంలో అయినా మాన వు[illegible] సుఖపడుతున్న రోజులవి.

అంటే ఫ్యూడల్ సిస్టమ్ అనే దాని మీద నమ్మకం మానవుడికి పోనటువంటి రోజులు అవి.

ఆ రోజులలో ఆవిడ పుట్టి పుడుతూ ఉండగానే తల్లి చనిపోయింది. ఈ పిల్ల తాతగారి దగ్గర పెరిగింది. తండ్రిగారు చాలా విజీగా తిరుగుతూ ఉండేవారు.

అలాంటప్పుడు పుట్టిన మూడవ నాడో ఎప్పుడో ఈ పిల్లను చర్చ్‌కి బాప్టయిజ్ చేయటానికి తీసుకువెళుతూ ఉంటే చర్చి లో ఆ ప్రక్రియ చేయబోతూ ఉన్నటువంటి ఆ ఫాదరీగారికి క్యాండిల్ అంటుకుని కోటు తగలబడ్డది.

✽ దాంతో "ఈపి[illegible] చర్చి క్రైస్తవులకు తోకచుక్క వంటిది" అన్నాడు ఈయన. ధూమకేతువు లాంటిది ఈవిడ అని మొట్టమొదట ఆవిడ గురించి చెప్పాడు.

అది తరవాత చాలా నిజమైంది.

*ఎందుకంటే,*

క్రీస్తు యొక్క బోధనలు ప్రపంచానికి హృదయం కరిగేటట్లుగా చక్కగా వెదజల్లిన వాళ్ళల్లో అగ్రగామి ఆమె. ఎందుకంటే, ఆమె ఒక ముక్క కూడా అన్నది, ఇది నా ముక్క కాదు, ఏం అనుకోకండి.

⇨ క్రిస్టియానిటీ ఇన్‌స్టెడ్ ఆఫ స్పీకింగ్ ఎబౌట్ క్రైస్ట్ ఇట్ స్పీక్స్ మోర్ ఆఫ్ ఇట్ సెల్ఫ్.

ఆవిడ వాక్యాల్లో ఒక వాక్యం ఇది.

❀ అట్లాగే హిందూయిజం గురించి కూడా చెప్పవచ్చు అనుకోండి.

-- ఇన్‌స్టెడ్ అఫ్ స్పీకింగ్ ఎబౌట్ భగవద్గీత ఇట్ స్పీక్స్ ఆఫ్ ఇట్‌సెల్ఫ్.

❀ ప్రచారం చేసుకుంటామేకాని, పుస్తకం చదవటం అనేది ఏమీ లేదుకదా!

ఇలా అంటున్నానని ఏమీ అనుకోకండి. ఎవరన్నా పెద్దవాళ్ళు ఒక మైక్ కొనిచ్చి భగవంతుని భజన చేయరా అంటే త్రికరణ శుద్ధితో చేసే హిందువులు ఎంత మంది ఉన్నారు?

సాయిబుగారు తెల్లవారు దగ్గర్నుంచి వాన వచ్చినా, వరదొచ్చినా నమాజు చేస్తాడుగాని, ఒక హిందువుడికి దేవాలయాన్ని కట్టిస్తే, అది అద్దెకిచ్చుకుంటాం తప్ప, అంతకంటే ఇంకేం చేతకాదు.

❀ కాదు అంటే మీరు చెప్పండి,
మీరు కొట్టండి!

-- ఆ మాత్రం పులుసు మీలో ఉందని నేను సంతోషిస్తాను.

పులుసు చచ్చిన జాతి!
అంతకంటే ఇంకేం లేదు.

❀ ఇలా మాట్లాడుతున్నావేం అని ప్లాట్‌ఫారం మీదకు వచ్చి ఎవడైనా నన్ను లెంపకాయ కొడితే,

"ఇంతమంది శవాలలో ఒక్కడైనా బ్రతికున్నవాడు ఉన్నాడు" అని సంతోషించి ఉండేవాడ్ని.

ఏం అనుకోకండి, మళ్ళీ ఒక మాటు ఆలోచించి చూడండి.

కనుక భగవంతుడు మైక్ వాడికిస్తాడా, వీడికిస్తాడా? గాడ్ ఈజ్ నెవ్వర్ ఏ పొలిటికల్ గాడ్. గాడ్ ఈజ్ ఏ గాడ్ అండ్ ద గాడ్.

ఎప్పుడూ కూడా బియాండ్ ఆల్ దీస్ వేల్యూస్ ఉంటాడుకాని, వీళ్ళకి ఎక్కువ ఇద్దాం, వాళ్ళని పైకి తీసుకువద్దాం, బేలన్స్ ఆఫ్ పవర్ కోసం లోకంలో నాటకాలు ఆడదాం, ఈ దేశానికి ఈ పుల్ల ఇద్దాం, ఆ దేశంలో అది చేద్దాం, ఇట్లాంటి దొంగవేషాలు వేయడుకదా భగవంతుడు!



అందుచేత ఆవిడ మొట్టమొదట తయారైనటువంటి రోజులలో పెరిగి పెద్దదవుతూ ఉంటే, "అవి కనిపిస్తున్నాయి, ఇవి కనిపిస్తున్నాయి, ఎవరో నాతో కబుర్లు చెబుతున్నారు, ఎవరో మాట్లాడుతున్నారు" అని చెబుతూ ఉండేది మొదటి రోజులలో.

"ఏడిశావు నోర్మూయ్!" అనేవారు వాళ్ళ నాన్నగారు.

అందులో మిలట్రీ రిటైర్మెంట్‌కదా! వాళ్ళు కనిపిస్తున్నారు, వీళ్ళు కనిపిస్తున్నారు అంటే "నాన్సెన్స్!" అంటాడు.

చాలామంది అట్లాగే మనం సొంతంగా ఎరుగున్న విషయాలు తప్ప, మిగిలినవన్నీ లేవు అనేటటువంటి వాళ్ళమే కదా!

❀ విషయం ఉన్నదా, లేదా అనటానికి నేను స్టాండర్డ్ అని అనుకునేటటువంటి మీటర్ గేజ్ బ్రెయినే యావరేజ్ హ్యూమన్ బ్రెయిన్.

-- అంటే, నాకు అర్థమయిన విషయాలతో అది పోలుతుందా, లేదా అనే చిన్న కిటికీలోంచి చూడటమే తప్ప, బయటకి చూసే సైంటిఫిక్ మైండ్ పెర్సంటేజ్ తక్కువ.

అందుకని నోర్మూయ్‌మన్నాడు.

కొన్నాళ్ళయిన తరువాత ఓ మాటు పెద్ద చప్పుడయింది డాబా మీద. చాలా ఎత్తున సీలింగ్ ఉన్నది ఇంటికి. పెద్ద బల్ల, ఆ బల్లమీద ఓ కుర్చీ వేసుకుని, ఆ కుర్చీ మీద స్టూలు కూడా ఉంటే అది వేసుకుని, దాని మీద నించుని ఆ పైన పేస్ట్ చేసిన ఒక బొమ్మ ఉంటే అది తీస్తోంది ఆవిడ.

తీస్తూ క్రింద పడకుండా ఉండటానికి ఆ ఇంటి సీలింగ్‌కి చెయ్యి ఆనుకుంది. చాలా పాత ఇల్లు అది, బూజు పట్టి ఉంది, ఆ చేతి ముద్ర అక్కడ పడి వుంది.

అక్కడ్నుంచి క్రింద పడ్డది.

పడితే గబగబా అందరూ పరిగెత్తుకొచ్చారు. ఈవిడ క్రిందన నించుని ఉంది. "అయ్యో, ఎక్కడ తగిలింది?" అని చూస్తే ఎక్కడా తగల్లేదు.

"ఏమయ్యింది, ఎట్లా పడ్డావు?"

కుర్చీలు పడి ఉన్నాయి. చేతి ముద్ర అక్కడ ఉంది.

"ఆ పైన ఆ ఫొటో ఉంటే తీస్తున్నాను, సీలింగ్‌కి ఎప్పుడో ఎవరో తాతల

నాటిది అంటించిన ఆ ఫొటో తీస్తున్నాను, తీస్తూవుంటే ఈ బల్ల, కుర్చీ బెసికి క్రింద పడ్డాయి" అన్నది.

"మరి నువ్వు పడలేదా?" అంటే,

"పడలేదు. నేను చెప్పానుగా నాతో కబుర్లు కథలు చెబుతూ ఉంటాడని నా ఫ్రెండు, వాడు గభాల్న వచ్చి పట్టుకుని దింపి నుంచో బెట్టాడు" అంది.

"ఛ నోర్ముయ్!"

అంటే, ప్రహ్లాదుణ్ణి హిరణ్యకశిపుడు లాగా నోర్ముయ్‌మన్నారు అందరూ.

కాని నోర్ముయ్‌మనటానికి, సీలింగ్‌కి చేతి ముద్ర కనిపిస్తూ ఉంది, అక్కడ్నుంచి పడ్డది కనిపిస్తూ ఉంది. మనిషికి దెబ్బలు తగల్లేదు. ఇట్లా కొన్ని జరిగినయ్.

మీకు కావాలంటే మా ఫ్రెండు ఉన్నాడో లేదో మీకు టెస్ట్ చూపిస్తాను అంది ఒక రోజున. "ఉన్నాడంటే తలుపు కొట్టిన శబ్దాలు వినిపిస్తాయి. లేడంటే వినిపించవు. మీరు అడగండి" అంటే,

"వీళ్ళ ఫ్రెండు నిజంగా ఉన్నాడా, లేడా?" అంటే టక్ టక్ టక్ అని కిటికీ తలుపులు వినపడ్డాయి.

అవతలకెళ్ళి చూశారు, కిటికీ ఇవతలకొచ్చి చూశారు.

"ఇవన్నీ నాన్సెన్స్ థింగ్స్" అన్నాడు ఫాదరు.

"సరే, ఈ కాగితంలో ఏం వ్రాసుంది?" అంటే,

"ఏవండోయ్, ఆ కాగితంలో ఏం వ్రాసుంది అని అడుగుతున్నారు?" అని గాలిలోకి అడిగేది ఆ అమ్మాయి. అడిగి మళ్ళీ చూసి ఈ కాగితంలో ఇది వ్రాసుంది అని చెప్పేది. ఆవిడ బయోగ్రఫీ చదివితే ఇదంతా తెలుస్తుంది.

ఇలాగ ఊర్లో వాళ్ళు ప్రశ్నలు అడిగి, గందరగోళం అంతా చేసి, ఇట్లాంటివి ఉంటే తెలుసునుకదా ఏమవుతుందో!

✻ మేన్‌కైండ్ ఈజ్ సేమ్ ఎవ్విరివేర్.

-- ఈ సూపర్‌స్టిషన్స్‌కాని, మంచిగాని, చెడుగాని మానవ జాతి సమస్తానికి అన్ని చోట్లా ఈక్వల్‌గా పంచబడేవుంటాయి కాని, కొందరు మొనగాళ్ళును, కొందరు తోకగాళ్ళును ఉందరు.



✻ వాళ్ళు అక్కడ అందరూ ప్రశ్నలు కోసం రావటం,

-- ఏదో పిల్లల్ని ఎత్తుకు పోయారట,

-- దొంగలు పడ్డారట,

-- నగ పోయిందట,

ఇట్లా అడుగుతూ వుంటే, ఇదేదో న్యూసెన్స్‌గా ఫీలయ్యాడు ఫాదరు.

ఒక రోజున ఊర్లో వాళ్ళని అందరినీ పిల్చి, "దీని సంగతేమిటో తెలుసుకుంటాను, చెబుతావా?" అన్నాడు. "చెప్పటమేమిటి, మా ఫ్రెండు చెబితే నేను చెబుతాను, నాదేముంది!" అంది.

సరే చూద్దాం! అని అటు ప్రక్క ఆమెను కూర్చోబెట్టి, బోర్డు ఇటు ప్రక్క వెనక్కి తిప్పి ఆవిడ ఎరగనటువంటి భాష, ఆయనకి 7, 8 భాషలు వచ్చు, యూరప్ అంతా తిరిగినవాడు. ఆవిడ ఎరగని ఓల్డ్ జర్మన్ లాంగ్వేజ్‌లో ఒక పాసేజ్ వ్రాశాడు. ఆవిడకి కనిపించకుండా బోర్డు వెనక్కి త్రిప్పి వ్రాసి, 'దీని మీద ఏం వ్రాశానో చదువు!' అన్నాడు.

"దాని మీద ఏం వ్రాశానో చదవమంటున్నారు" అని వాళ్ళ ఫ్రెండ్‌ని అడిగింది. అడిగి మళ్ళీ అన్నది, "అది చదవటానికి ఆ భాష నాకు రాదు, మా ఫ్రెండుకు కూడా రాదు. కాని ఒకటి చెప్తున్నాడు మా ఫ్రెండ్, ఇక్కడ ఇంకో బోర్డు తెచ్చి పెట్టండి. అందులో మీరు వ్రాసింది యాజిటీజ్‌గా ఆయన నాకు గాలిలో అలా చెబుతూ ఉంటే నేను ఆ బోర్డు మీద వ్రాస్తాను" అంది.

సరే బోర్డు తెచ్చి పెట్టారు, చాక్‌పీస్‌లు అవీ ఇచ్చారు. ఇలా గాలిలోకి చూస్తూ వుంటే మా ఫ్రండ్ అక్షరాలు చేతి మీద ఇలా వ్రాసి చూపిస్తున్నాడు అని ఈవిడ వరసన మొత్తం పాసేజ్ అంతా వ్రాసేసింది.

ఇట్ వజ్ వెరీ డిజప్పాయింట్ థింగ్ టూ హెర్ ఫాదర్. టూ ఏ సోకాల్డ్ రేషనలిస్ట్ అండ్ మెటీరియలిస్ట్‌కి ఇట్ ఈజ్ టూ మచ్.

✻ "అదేం లేదు, నాన్సెన్స్" అనటం చాలా హేపీగా ఉంటుంది కాని, ఎక్కడన్నా ఒక సైట్ కార్నర్ వచ్చినట్లయితే వాడి దగ్గర సరుకులేదుకదా!

✪ వాడి థీరీ వాడు ప్రూవ్ చేసుకునేందుకు సరుకు లేనటువంటి పిచ్చిముండా కొడుకే మెటీరియలిస్ట్ అంటే.

అంటే హీ ఈజ్ నాట్ ప్రిపేర్డ్.

అంటే, ఇన్వెస్టిగేషన్‌కి ఒప్పుకోడు.

ఇన్వెస్టిగేటింగ్ అనేది సైంటిఫిక్ బ్రెయిన్‌ని తెలియజేస్తుంది.

- కేవలం సైన్స్‌లో డిగ్రీలు రావటం కాకుండా, సైంటిఫిక్ బ్రెయిన్ ఉండాలి పుట్టుక చేత.

-- అది పుట్టుకతో మాత్రమే ఉంటుంది. కొనుక్కొచ్చుకుంటే రాదు, డిగ్రీలతో రాదు.

---

అప్పుడు ఒప్పుకున్నాడు. "నేను ఒప్పుకున్నాను. మీ ఫ్రెండు ఎవరు, ఏమిటి?" అంటే అవన్నీ ఇంక అడగద్దు నాకూ తెలీదు అంది.

ఇలా కొన్నాళ్ళు అయిపోయిన తరవాత పెళ్ళయింది. "డోన్ట్ ఎక్స్‌పెక్ట్ ఎనీథింగ్ ఫ్రమ్ మీ, కావాలంటే యూ గెట్ యువర్ సెల్ఫ్ మేరీడ్ ఎగైన్" అని చెప్పేసింది. వాడు కొంచెం రఫ్‌గా, సాయంత్రం అయ్యేటప్పటికి బాగా ఆ రోజుల్లో ఉన్నటువంటి అల్కహాల్ వ్యవహారం అవన్నీ ఉన్నవాడు.

- అంటే పూర్వకాలంలో అనాగరిక జాతుల్లో ఉండేటటువంటి త్రాగుడు, ఈ కాలంలో మోడరన్.

వాడు బాగా గట్టిగా అరిచేశాడు, "చాలా మందిని చూశాను ఇట్లాగ, నీ అంతు చూస్తాను" అన్నాడు. "ఎవడి అంతూ ఎవడూ చూడలేడు, ఎవరి జీవితం వాళ్ళది. ఎవ్విరి వన్ లీడ్స్ హిజ్ ఓన్ లైఫ్ ఎకార్డింగ్ టూ ద గైడెన్స్ గివెన్ టూ హిమ్. జాగ్రత్త టేక్ కేర్" అని చెప్పింది.

తరవాత అతని నుంచి తప్పించుకొని వెళ్ళిపోయింది. వెళ్ళిపోయిన తర్వాత "నువు నన్ను పెళ్ళి చేసుకున్నావు కనుక స్థిరస్థాయిగా నీ భార్యను అనే పేరుతో పిలవబడతాను, అదొక్కటే నీకు దక్కుడు" అని ఉత్తరం వ్రాసింది.

అతని పేరు బ్లావెట్స్కీ.

"అందుకని హెలెనా పెట్రోవ్‌నా బ్లావెట్స్కీ అనేటటువంటి పేరు సంతకం చేసుకుని చెప్పి దానితో పిలవబడతాను. ఇంతకంటే నీకు దక్కింది నా దగ్గర నుంచి ఏం ఉండదు. తెలివిగలవాడవి అయితే తొందరగా నీకు పనికొచ్చే ఆడదాన్ని పెళ్ళి చేసుకో" అని చెప్పి కబురు పంపించేసింది.



తరవాత అక్కడ్నుంచి ఎక్కడికో వెళ్ళిపోయింది. తండ్రికి ఉత్తరం వ్రాసింది.

"ప్రపంచంలో రెండు ప్రశ్నలు నాకు ఉన్నాయి. ఆ ప్రశ్నలకు సమాధానం కోసం అని చెప్పేసి నేను ఎక్కడికి దొరికితే అక్కడకు తిరుగుతున్నాను అని వ్రాసింది.

① మానవుడు ఈ శరీరంతో ఒకడికొకడు కనిపిస్తున్నాడు.

-- కాని లోపలికి ఇన్వెస్టిగేషన్‌కి వెళ్ళినట్లయితే సైంటిఫిగ్గా, ఈ సైకాలజీ అనేటటువంటి ఒక డొక్కు సబ్జెక్ట్‌కాక ఇంకా కనుక మల్టీ డైమన్షనల్‌గా మేన్‌లోకి వెళ్ళి ఇన్వెస్టిగేషన్ చేసినట్లయితే ఏం ఉంటాయో తెలిసి చెప్పగల వాళ్ళెవరైనా నాకు కావాలి.

- సైకాలజీ, ఇటీజ్ ఏ సైన్స్ ఆఫ్ ప్రాబ్లమ్స్ వితౌట్ సాల్యూషన్స్.

-- ఇప్పటికి కూడా ఆ సైన్స్ అలాగే ఉంది.

మనకి నిద్ర పట్టకపోతే ఎందుకు నిద్రపట్టదో చెబుతుంది కాని, ఏం చెయ్యాలో మాత్రం చెప్పదు. "స్లీపింగ్ టేబ్లెట్ వేసుకో! లేకపోతే పడుండు!" కోప్పడుతుంది. "నిద్ర పట్టకపోవటమేంటి, డోంట్ థింక్!" ఇలా చాలా ప్రిమిటివ్ మెథడ్స్ తప్ప సొల్యూషన్స్ లేవు.

టిల్ టుడే ఇటీజ్ లైక్ దట్.

*అప్పుడు ఆవిడ అడిగింది,*

ఇలాంటివి కాదు మాకు కావలసింది.

- హ్యూమన్ మెకానిజమ్ ఏమిటి?

-- దాని ఫంక్షన్స్ ఏమిటి?

-- దాని పర్పజ్ ఏమిటి?

-- దాని గోల్ ఏమిటి?

ఇది నాకు చెప్పగలిగినవాడు దొరకాలి.

❀ పూర్తిగా వికసించిన తరవాత ఈ హ్యూమన్ పర్సనాలిటీ యొక్క ఫేకల్టీస్ అండ్ పవర్స్ ఎంతుంటాయి?

-- దాని మేగ్నిట్యూడ్ ఏమిటి, అది ఎంత?

ఇది నాకు కావాలి. మొదటిది.

**రెండవది,**

❀ దేవుడు అనగా ఎట్లుండును?

-- వాడిని ఎరుగున్నవాళ్ళు కాని,

-- వాడితో మాట్లాడినవాళ్ళు కాని,

-- నిజంగా చూసినటువంటి వాళ్ళు కాని,

డైరెక్ట్‌గా ఎవిడెన్స్ ఉన్నటువంటి వాళ్ళు ఎవరైనా కలరా అని వెతుక్కుంటున్నాను. దానికోసం తిరుగుతున్నాను.

దేవుడు ఉన్నాట్ట అని వ్రాయటం, ఇఫ్ ఎటాల్ దేరీజ్ ఏ గాడ్ అని వ్రాయటం, గాడ్ ఉన్నాడనే పుస్తకం ఒకటి, లేడనే పుస్తకం ఒకటి వ్రాసి యూనివర్శిటీలో టెక్స్ట్ బుక్‌గా పెట్టించుకుని దానితో ట్రేడ్ చేయటం, ఇలాంటి చీప్ ట్రిక్స్ లాభం లేదు. ఉన్నట్టో, లేనట్టో నాకు కావలసిన సమాధానం నాకు కావాలి అన్నది. దాని కోసం తిరుగుతున్నాను, ఇది రెండవ ప్రశ్న అన్నది.

"ఇదిగో ఈజిప్టు వెళుతున్నాను, నాన్నా డబ్బు పంపండి!" పంపేవాడు.

పిరమిడ్‌కి అక్కడకి వెళ్ళింది. పాపం ఎవరెవరో మహానుభావులు తగిలేవారు. సరే వాళ్ళు కొంచెం సేపు మాట్లాడేవారు. కొంత సైంటిఫిగ్గా ఉండేది. ఈవిడకి కొంత నచ్చేది, కొంత నచ్చ లేదు. ప్రపంచమంతా ఈ రకంగా తిరిగింది. సంవత్సరాలు సంవత్సరాలు తిరిగింది.

తిరుగుతుండంగా అదే జిజ్ఞాసతో తిరుగుతున్నటువంటి మరికొందరు జిజ్ఞాసువులు ఈమెకు తగిలారు. సి.డబ్ల్యూ. లెడ్ బీటర్, బిషప్ లెడ్‌బీటర్ అనేటటువంటి ఆయన తగిలాడు. కల్నల్ ఆల్కాట్ అనే ఆయన తగిలాడు.

ఇలా జరుగుతూ ఉండంగా కొన్నాళ్ళు అయ్యేటప్పటికి భారతదేశానికి వచ్చా



రు. వచ్చి అక్కడ తిరుగుతూ ఉండంగా ప్రతీ బైరాగిని, ప్రతీ సాధువునీ ఎవరు కనిపించినా "సరే మహానుభావా నా ప్రశ్నలు రెండూ ఇవి" అని అడుగుతూ ఉండేది.

ఎల్లోరా గుహల దగ్గర తిరుగుతూ ఉండంగా ఒకాయన్ని "నువ్వు దేవుణ్ణి చూశావా?" అని అడిగింది.

"చూశాను" అన్నాడు.

అంత వరకూ చూశావా అని అడిగితే, పెద్ద పెద్ద వాళ్ళంతా చాలా మంది చూశారు, అంచేత మనం చూడవలసిన అవసరం లేదు, వాళ్ళంతా ఉన్నారని చెప్పన్నారు కదా! మనం చూడకపోతే ఏమయ్యింది? చాలా మంది చూశారు కదా! ఇలాంటి చొప్పదంటు కబుర్లు చెప్పేవారు.

కాని అక్కడ నేను చూశాను అనే మాట ఠక్‌మని తగిలింది. "ఆ, చూశావా!"

అంటే నో అనే సమాధానం అలవాటు అయిందికదా ఇన్నాళ్ళ నుంచీ. ఇక్కడ కూడా అదే అనుకుంది.

"చూశాను."

"చూశావా!",

"అన్ని మాట్లు అడుగుతున్నావేంటి, చూశాను!" అన్నాడు.

బైరాగిగా ఉన్నాడు, గోచీ పెట్టుకుని కూర్చునున్నాడు.

"అయితే నాకు చూపిస్తావా?"

"చూపిస్తాను."

"ఎప్పుడు?"

"ఇప్పుడే!"

"అయ్యో! వీడు .... ! ఇది మరీ అన్యాయంగా ఉందే!"

ఇప్పుడు చూపిస్తాను అన్నాడట వాడు.

అయితే చూపించు అందిట.

"ఐయామ్ గాడ్!" అన్నాడట వాడు.

"హ్హి హ్హి హ్హి!" అని నవ్విందిట.

"కూర్చో!" అన్నాడట. అప్పుడు చెప్పాడట, "నువ్వు కూడా ఈ మాట అను" అన్నాడట.

"ఐయామ్ గాడ్" అని, "ఏముంది, గాడ్‌ని అని ప్రతీవాడు అనొచ్చు, ప్రతీ వెధవా అనొచ్చు" అందిట.

"అదే నేనూ చెప్తున్నాను" అన్నాడట.

అక్కడ్నుంచి వాళ్ళిద్దరి మధ్య ఏదో సంభాషణ జరిగింది. అప్పుడు చెప్పాడు, "నువ్వు ఐయామ్ అంటున్నప్పుడు దేని గురించి రిఫర్ చేస్తున్నావు?" అని మొదలెట్టాడు. "ఈ శరీరాన్నా?" అంటే కాదందిట.

"కళ్ళు మూసుకో, ఒక్క మాటు చెప్పు! ఐయామ్ అంటే దేన్ని గురించి రిఫర్ చేస్తున్నావు?" అంటే,

- ఒక్క 2 నిముషాలు అయ్యేటప్పటికి అలాగ బుర్ర తిరిగిపోయింది ఆమెకి.
-- తిరిగిపోయి బాహ్య ప్రపంచం, అంతః ప్రపంచం సమస్తం కనిపించలేదు.
-- కనిపించక, అణువులలో, పరమాణువులలో, అంతరాంతరాలలో తిరుగుతూ ఉన్నటువంటి ఆ మూమెంట్స్ అన్నీ కూడా ఆవిడకు ప్రత్యక్షం అయినాయి.
-- ప్రతీ బ్రహ్మాండ గోళాలు, ఖగోళాలు, అనంతకోటి బ్రహ్మాండ తారకలు తిరుగుతూ ఉన్నటువంటి హార్మోనియస్ మూమెంట్ అంతా కూడా ఒకమాటు ప్రత్యక్షమయింది.

తరవాత మళ్ళీ కళ్ళు తెరిస్తే, "ఏం కనిపించింది?" అని అడిగితే,

"చెప్పటానికి ఏమీలేదు, ఊరికే నాకు కనిపించిందేదో నాకు కనిపించింది" అంటే,

- "దటీజ్ ద గాడ్ ఎక్స్‌పీరియన్స్ ఎకార్డింగ్ టూ యువర్ ఓన్ లిటిల్ బ్రెయిన్" అన్నాడు.
-- "నీ దగ్గర ఎంత రాత్చిప్ప ఉందో అంత చారునీళ్ళు నీకు వస్తున్నాయి.
-- "అది గాడ్ ఎక్స్‌పీరియన్స్ కాదననుకాని, నీ లిటిల్ బ్రెయిన్‌కి వచ్చిన గాడ్ ఎక్స్‌పీరియన్స్ అది.
-- "అలాగే ప్రతీవాడి బుర్రకాయ అనే రాత్చిప్పకీని వాడి ఎక్స్‌పీరియన్స్ ఉంటుంది. కనుక ఊరికే లోఫరల్లే వాగబోకు" అన్నాడటాయన.



అంటే అప్పుడు "నాకేమైనా కొంచెం ఈ సాధన, ఈ ప్రాక్టీసు నువ్వు చేస్తున్నటువంటి మార్గంలో నాకు ఇస్తావా? నువ్వు ఎందుకు తిరుగుతున్నావ్?" అని అడిగిందట. "ఇందుకే" అన్నాడట.

"అందరికీ ఇది టీచ్ చేస్తావా?" అంటే, "టీచ్ చేయను" అన్నాట్ట.

"ఏం చేస్తావ్?" అంటే,

- "ఎవరికి ఏ సందేహం వస్తే, వాళ్ళకు కావలసిన సమాధానం వాళ్ళకు ఇస్తానుకాని, నా దగ్గర ఉన్నటువంటిది ఏదో వాళ్ళకు రుద్దేందుకు ఐయామ్ నాటే పొలిటికల్, ఆర్ ఏ రిలిజియస్ స్కాండ్రల్.
-- ఐయామ్ నాటే స్కాలర్ అండ్ ఏ యూజ్‌లెస్‌ఫెలో టూ ఇన్‌డాక్ట్రినేట్ దట్ వాట్ ఐ నో.
-- బట్ ఐయామ్ హియర్ టూ గివ్ వాట్ దే వాన్ట్, వాట్ యూ వాన్ట్.

మళ్ళీ బుర్ర తిరిగింది.

- "బ్రెయిను వాషింగు, ఇన్‌డాక్ట్రినేషను, ఈ జెండా తీసేసి ఆ జెండాను పెట్టమనటం, ఇలాంటి చచ్చు ప్రాక్టీసెస్ వల్ల ఏమిటి ఉపయోగం? నీకేం కావాలి అని ఏదైనా ఇవ్వ గలిగేవాడేకదా ఏదైనా చెప్పగలడు. అట్లాంటి వాడికి ఇల్లు, వాకిలి అక్కర్లేదు, అందుకని తిరుగుతున్నాను."

"అయితే నీకు ఫ్యామిలీ లేదా?"

"ఉండేది".

"ఇప్పుడు ఏమయింది, వదిలేశావా?"

వదిలేయలేదు అన్నాడు. "నా కొడుకు ఇప్పుడు ఫలానా ఇంజనీర్‌గా ఉన్నాడు, ఇంకొక కొడుకు ఫలానా డాక్టర్‌గా ఉన్నాడు. వాళ్ళ మదర్ కూడా ఇప్పుడు వాళ్ళతో నోబుల్‌గా, హేపీగా ఉన్నది. అది పూర్తి చేసుకున్నాను కనుక ఇప్పుడు వానప్రస్థంలో తిరుగుతున్నాను" అని చెప్పాడట.

కొంత మీ దగ్గర నేర్చుకుంటానని అడిగింది. "నేను నేర్పటం కాదు, క్రమశిక్షణ పొందాలి" అన్నాడాయన.

♠ "ఈ బ్రహ్మవిద్య అనేది ఇట్ ఈజ్ నాటే థింగ్ టూ బీ లెర్న్ట్ ఆర్ పొసెసెడ్.

-- పొసెసివ్ ఇన్‌స్టింక్ట్ అనేటటువంటి బీస్ట్ లీ నేచర్ ఉన్నటువంటి వాడికి అందేటటువంటి విషయం కాదిది."

శ్రీ "హీ షుడ్ సెల్ హిమ్‌సెల్ఫ్ ఎలోన్ పెర్మనెంట్‌లీ టూ ఇట్.

-- అండ్ ఓన్లీ దెన్ హీ విల్ గెట్ ఇట్."

♠ "అంతేకాని దీనిని మనం నేర్చుకుని సంచీలో పోసుకుందామని కాని,

-- పది మందికి లెక్చర్స్ ఇద్దామని కాని,

-- ప్రచారం చేసుకుంటే మన పేరు పదిమందిలో వస్తుందని కాని,

-- దీన్ని మార్కెట్ చేసుకునే దృష్టి ఉండే అల్పులకు, నీచులకు లొంగునట్టి విద్య కాదు" అని చెప్పాట్ట.

అన్నీ బుర్ర తిరిగిపోతున్నాయి.

శ్రీ "ఒక్క ఆజ్యంతోనే ఈ విద్య వస్తుంది,
ఒన్ షుడ్ సెల్ హిమ్ సెల్ఫ్ పెర్మనెంట్లీ టూ దిస్, దెన్ ఓన్లీ దిస్ కెన్ బీ నోన్" అంటే,

ఈవిడ 'ఐ వాన్ట్ టూ సెల్ మైసెల్ఫ్' అందిట.

---

అప్పుడు నువ్వు వెళ్ళు, ఫలానా వాడు వస్తాడు. ఉత్తరం ఇస్తాడు. "ఆ ఉత్తరం తీసుకో! దాంట్లో చెప్పబడిన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం చెయ్!"

వెళ్ళిపోయి అలా బొంబేలో వాళ్ళు దిగినటువంటి హోటల్ రూమ్‌లో కూర్చుని, "మా అడ్రసు వారికి ఇవ్వకపోతిమే, ఉత్తరం ఎలా తెస్తాడో!" అని అనుకుంటూ వుంటే, తలుపు తట్టితీశాడు.

తీసి, "ఈ ఉత్తరం ఇచ్చి రమ్మన్నారు!" అన్నాడు.

"ఎవరు?"

"అందులో ఉంటుంది చూసుకోండి" అన్నాడు.

"ఈ రూమ్ నీకు ఎలా తెలిసింది?"

"వారు చెప్పారు" అన్నాట్ట.



వాళ్ళు ఒకళ్ళను మించిన వాళ్ళు ఒకళ్ళు. వారు చెప్పారంటే, ఎవరు అంటూ వుంటే తలుపు దగ్గరేసుకొని వెళ్ళిపోయినాడు.

మళ్ళీ తలుపుతీసి చూసింది, ఆ ప్రక్కనే సందు ఉంది. అక్కడా కనిపించలేదు. సందులోకి వెళ్ళాడేమో, క్రిందికి స్టయిర్‌కేస్ మీద నుంచి వెళ్ళాడేమో అని చూస్తే ఎక్కడా కనిపించలేదు.

అట్లాంటి వాళ్ళు ఏమయ్యారో ఎవరికీ ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలియలేదు.

తరవాత ఆ లెటర్ తీసి చూసుకుంటే, ఫలానా వాడ్ని కలుసుకో, ఇలా మద్రాసు వెళ్ళు, ఫలానా వాడ్ని కలుసుకో, అక్కడ్నుంచి అజంతాకి వెళ్ళు, అక్కడ్నుంచి పూనా వెళ్ళు, అక్కడ్నుంచి హిమాలయాస్‌లో ఫలానా ఏరియాలో ఒక విలేజ్ ఉన్నది, ఆ విలేజికి రావలసినది.

తరవాత ఆవిడ ఆ విలేజికి వెళ్ళలేక మళ్ళీ వాళ్ళ దేశం వెళ్ళిపోయింది.

కొన్ని సంవత్సరాలు అయ్యాక మళ్ళీ హిమాలయాలలోని ఆ విలేజ్‌కి వెళ్ళింది. అక్కడ ఇద్దరు మహానుభావులున్నారు.

❋ "మాస్టర్ మౌర్యా" అనే ఆయన

-- "మాస్టర్ కుతుహుమీ లాల్‌సింగ్" అనే ఇద్దరు పురాణపురుషులు,

-- కొన్ని వేల సంవత్సరాల నుంచి కూడాను వాళ్ళ బోడీస్ యొక్క బర్త్‌స్ అండ్ డెత్స్‌తో సంబంధం లేకుండా కంటిన్యూటీ ఆఫ్ పర్పజ్‌తో అదే పని చేస్తూ ఉన్నటువంటి వారు.

---

'ఏ ప్రశ్న అయితే బెర్నార్డ్‌షా తన బేక్ టూ మెటొసెల్లా అనేటటువంటి డ్రామాలో చిట్ట చివర్లో ఇప్పుడున్నటువంటి వరల్డ్‌లో ఉన్న సైంటిస్ట్స్‌ని, ఫిలాసఫర్స్‌ని, రెలిజియస్ ప్యూపుల్‌ని అందర్నీ కూడా అడిగాడో,

"ఏం మీరేమన్నా ప్రీపేర్డా దీన్ని సాల్వ్ చేయటానికి? మీ దగ్గర ఏమన్నా ఆన్సరుందా?" అని అడిగాడు. లాస్ట్ అంకంలో, చిట్ట చివరి యాక్ట్‌లో.

❋ బేక్ టూ మెటొసెల్లా అనే నాటకం. నాటకం కాదది, వేదగ్రంథం అని చెప్పి వ్రాశాడు, అచ్చు వేశాడు. కాదనగల మగాడు ఈరోజు వరకూ లేకపోయాడు. ఆ గ్రంథం అలాంటిది.

ద మెటా బైలాజికల్ పెంటటివ్ ఆ పుస్తకం పేరు. అందులో చివరి అంకంలో, మొదటి అంకం ఆడమ్ అండ్ ఈవ్‌తో స్టార్ట్ అవుతుంది. చిట్ట చివరి అంకంలో వాకిట్లో వెయిట్ చేస్తూవుంటారు. బెర్నాడ్ షా లోపల ఉంటాడు.

ఒక ప్రక్కన బల్లలు వేసుకొని సైంటిస్టులు, ఒక ప్రక్కన బల్లలు వేసుకొని ఫిలాసఫర్స్! అంటే వారికీ వీరికీ మధ్యన గల్ఫ్.

ఇద్దరికీ కలిసి ఒక సఖ్యత డెవలప్ అవటానికి కావలసిన విశాల హృదయం ఇద్దరికీ పుట్టలేదు ట్వంటీత్ సెంచరీ వరకూ. ఈచ్ ఈజ్ నేరో ఇన్ హిజ్ వోన్ వే అని చెప్పాడు.

⇨ గల్ఫ్ ఫిలప్ అవ్వాలి ఈ రెండిటికిని.

-- అది ఫిలప్ అయ్యే వరకును నరజాతి ఆటవిక జాతులుగా ఉన్నట్లే.

-- సైన్స్ ఎంత డెవలప్ ఐనా అంతే, ఫిలాసఫీ ఎంత డెవలప్ ఐనా అంతే.

-- ఈ మధ్య గల్ఫ్ ఉంటే ఆటవిక మానవుడు క్రిందే లెక్క అన్నాడు బెర్నాడ్ షా.

➡ అంటే సైంటిఫిక్ రెలిజియన్ అండ్ రెలిజియస్ సైన్స్ డెవలప్ అయ్యే వరకు రెలిజియన్ <u>ఈజ్ సమ్ నాన్సెన్స్ అండ్ సూపర్‌స్టిషన్, అండ్ సైన్స్ ఈజ్ సమ్ గాంబ్లింగ్ ఆఫ్ సమ్ స్టాటిస్టిక్స్.</u>

-- ఈ రెండూ దాటి ఏదీ వెళ్ళదు.

✳ సైన్స్‌ని ఉపయోగించుకునే మంచితనమూ మానవుడికి పుట్టదు,

-- భగవంతుడ్ని దర్శనం చేసుకునే శక్తి మానవుడికి పుట్టదు.

- సైన్స్ ఉండి కూడా ఒకళ్ళను ఒకళ్ళు చంపుకుంటూ, ఊళ్ళ మీద బాంబులు వేసుకునే ప్రాచీన శిలాయుగం స్టేజ్, అన్‌కల్చరల్ బీస్ట్‌లీ స్టేజ్‌లోనే మేన్ లివ్ చెయ్యాల్సి వస్తుంది.

- అంటే ఈ గల్ఫ్ కనుక ఫిలప్ కాకపోతే సిటీస్ మీద ఎరోప్లేన్స్‌తో బాంబులు వేసుకునేటటువంటి నీచజాతిగా బ్రతకవలసి వస్తుంది సైన్స్ ఎంత డెవలప్ అయినా మానవుడు అని ఆ డ్రామాలో చూపించాడు.



అప్పుడు వాళ్ళు అటు ప్రక్క, వీళ్ళు ఇటు ప్రక్క కూర్చొని ఉంటార్ట. తలుపు తీసుకొని బయటకు వస్తాడు. వీళ్ళందర్ని చూచి, హేట్ తీసి, విష్ చేస్తాడు. వాళ్ళూ విష్ చేశాక అప్పుడు అడుగుతాడు,

"నాకు 93 ఏళ్ళ వయస్సుంది. నా శరీరం అలసిపోయింది. కాని సత్యం కోసం నేను చేస్తున్న ప్రయత్నం నాకు ఇంకా చాలా ఇంట్రస్ట్‌గా ఉంది. ఇంకొక 100 సంవత్సరాలు కూడా చెయ్యాలని ఉంది.

మరి మీరు గాని, మీరు గాని ఏమున్నా సొల్యూషన్ తెచ్చారా?

ఒకరంటే ఒకరికి పడకపోవటం తప్ప ఇంకేం సాధించలేదా?

ఏమన్నా సాధించారా?" అని అడిగితే తలకాయలు వంచేసుకున్నార్ట.

వుయ్ ఆర్ అషేమ్‌డ్ ఆఫ్ అవర్ సెల్వ్స్ అని అన్పించాడు చిట్టచివరకి ఆ క్వశ్చన్‌కి. "అలా అయితే నాకు మీరు ఇచ్చే సొల్యూషన్ ఏమీ లేదా?" అని అడిగాట్ట.

"ఇంకొక 100 ఏళ్ళు బ్రతికి సత్యం అంటే ఏమిటో కనుక్కోదల్చుకున్నాను. ఉండటానికి మీరేమన్నా సొల్యూషన్ తెచ్చారా?" అంటే, "ఏమీ లేదు" అన్నారు.

"అంటే మీరూ మీరూ కొట్టుకు చావటం తప్ప, మీరు తెలుసుకొన్న ఎడ్యుకేషన్ అంటూ ఏం లేదన్నమాట. దట్స్ గుడ్. ట్రై ఒన్స్ ఎగైన్" అన్నాడు. అలాంటి స్థితి బెర్నాడ్ షా చెప్పినటువంటిది.

ఆ స్థితిలో ఈ శరీరం వదిలిపెట్టి మళ్ళీ ఇంకొక శరీరంలో ఇదే ప్రయత్నం చేస్తూ జీవించవచ్చునా, లేదా అనేది "మేన్ ఈజ్ టూ సార్ట్ ఇన్ హిజ్ సైంటిఫిక్ స్టేచర్ టూ అండర్‌స్టాండ్ దిస్" అన్నాడా డ్రామాలో.

అంటే ఏడికి సైంటిఫిక్ డైమెన్షనెంత మానవుడికి ఉన్నది అంటే, ఈ శరీరం వదిలిపెట్టాక, ఇంకొక శరీరంలో ఇదే ప్రయత్నం చేస్తూ మానవుడు ఉండవచ్చును అనేది అర్థం చేసుకోలేడు.

ఈవిడ వాళ్ళ దగ్గర శుశ్రూష చేయటం, అక్కడ్నుంచి ఆవిడ నేర్చుకున్నటువంటి బ్రహ్మవిద్య, తరవాత శిష్యుల్ని తయారు చేయటం, వాళ్ళందర్నీ తయారు చేయటం కోసం మద్రాసులో ఇంటర్నేషనల్ సెంటర్‌గా అడయార్ స్థాపనం చేయటం.

"మేము ఇలాగ ఒక ఆశ్రమం పెట్టుకుంటాం" అని కల్నల్ ఆల్కాట్ ఆ మాస్టర్స్ ని అడగమన్నాడు బ్లావెట్స్కీని. అడిగింది.

"పెట్టుకోండి" అన్నాడు.

పెట్టుకున్న తరవాత "ఈ ఆశ్రమం బాగా ప్రచారం పొందాలి. తమరేమంటారు" అని గురువుని అడిగారు పదేళ్ళ తర్వాత.

"నేనేమన్నా అనటానికి అది నేను పెట్టిన ఆశ్రమం కాదు. మీలాగ బంకులు పెట్టుకోవలసిన అవసరం నాకు లేదు" అని చెప్పాడు మేస్టరు.

"అదేమిటండి, నేను మిమ్మల్ని అడిగే పెట్టానుకదా!" అంటే,

"మీరు పెట్టుకుంటాను అంటే పెట్టుకోమన్నానుకాని, నేను పెట్టుకోమన లేదు" అన్నాడు.

ఆ తేడా తెలియాలి కొంచెం మనకి.

ఋటం పెట్టినా తెలియదు
కొన్ని జన్మలు వెళ్ళే వరకూ కూడాను.
అంటే, చేయదలచిన పనిచేయటం,
చేయవలసిన పనిచేయటం.

ఈ రెండింటికి తేడా తెలియాలి.

చేయదలచిన పనిచేసినప్పుడు దరిద్రుడు అయిపోతాడు.

-- ఇన్వాల్వ్డ్, గెటింగ్ ఇన్వాల్వ్డ్, ఇన్వాల్వ్డ్!

---

అంటే, ఇది చేస్తే బాగుంటుంది, అది చేస్తే బాగుంటుంది!

మైండ్ ఈజ్ ఏ గ్రేట్ మంకీ.

ఒక కొమ్మ మీద కూర్చుని ఒక పండు తింటూ, ఎంత రుచిగా ఉన్నా, పైన ఇంకో పండు కనిపిస్తే, ఇది పారేసి దాని మీదకు ఎగురుతుంది.

అట్లాంటిది హ్యూమన్ మైండ్. తనకు చేయదలచిన పని అయితే అలాగ ఉంటుంది.

తరవాత "ఏమండి ఆశ్రమం పైకి రావటం లేదు, థియాసఫీ పైకి రావటం లేదు" అన్నాడు. "మీరు ఇన్ని ఆశ్చర్యకరమైన విషయాలు చూపిస్తారుకదా, ఇక్కడ



ఉంటారు, అక్కడ ఉంటారు, కావాలంటే మా రూమ్‌లో కనిపిస్తారు. ఇన్ని మహిమలు వచ్చుకదా" అంటే, "నోర్మెయ్!" అన్నారు. అప్పుడాయన చెప్పాడు,

"పల్లెటూరు నుంచి వచ్చిన పిచ్చి ముండాకొడుకు టెలిఫోన్‌ని చూచి మహిమ అంటాడు. ఇవన్నీ ఎరగడు వాడు.

అలాగే మా హిమాలయన్ గుహలలో మేము శరీరంతో మాయమై ఇక్కడ మీ రూమ్‌లో తయారవటాన్ని మహిమ అంటారు మీ బోటి పిచ్చి ముండా కొడుకులు" అన్నాడు.

-- "దేర్ ఈజ్ నో మిరకిల్!

-- వాటీజ్ కాల్డ్ ఏ మిరకిల్ ఈజ్ ఓన్లీ ది ఇడియాటిక్ అండర్ స్టాండింగ్ ఆఫ్ ఏ ఫినామినా, విచ్ ఈజ్ హిదర్ టూ నాట్ అండర్ స్టుడ్ ఇన్ నేచర్" అదీ ఆయన చెప్పింది.

ఈ ఆల్కాట్‌గారు అడిగాడు ఒక్క మాటు "ఏమండీ, మీరు చేస్తున్నటువంటి ఈ ఆశ్చర్యకరమైనటువంటి విషయాలు అమెరికాలోనో, ఇంగ్లాండ్‌లోనో, అక్కడా కనుక చూపించినట్లయితే చాలా మంది బ్రహ్మవిద్యకు శిష్యులుగా చేరతారు, స్పిరిట్యువలిస్టులు అయిపోతారు, మోక్షవిద్య పాపులర్ అవుతుందికదా" అని అడిగితే,

*అప్పుడు ఆయన అన్నాడు,*

"ఒరేయ్! ఈ థియోసాఫికల్ సొసైటీ అనే దుకాణం మీరు పెట్టుకుని నా మీద పడి ఏడుస్తారేంటి?

-- నేను పెట్టమనలేదు కదా!

-- వుయ్ నెవర్ వాంటెడ్ ఇట్.

-- యు హేవ్ ఏ మెండల్ ఇచ్ టూ హేవ్ ఏన్ ఆశ్రమమ్. పెట్టావ్, మేమేం చేయం?" అన్నారు.

*అని అప్పుడు చెప్పాడు,*

"వరల్డ్‌లో వచ్చిన ఆల్ రెలిజియన్స్ దే స్టార్టెడ్ విత్ ఏ మెంటల్ ఇచ్ అండ్ సో దే డై" అని చెప్పాడు.

"సంవత్సరానికి కేలండర్లలాంటివి బ్రహ్మవిద్యకు మతాలంటే అని ఆ రోజున చెప్పాను.

❋ ఈ ఎటర్నల్ ట్రూత్ అనేటటువంటి దానికి, ఈ సత్యానికి, మతములు అనేవి కేలండర్లలాంటివి.

❋ ఆ నెల అయిపోగానే, వాటి అవసరం అయిపోగానే చింపి అవతల పారేయ వలసినవి అవి.

-- తరవాత పని చెయ్యవు మతాలు.

కానీ సంవత్సరం ఎప్పుడూ కూడా తిరుగుతూ ఉంటుంది, అయిపోదు."

శ్రీ "ఈ మతాలు అనేటటువంటి పేజీలు చింపి పాడేస్తే తప్ప తరవాత సత్యం అర్థం అవదు" అని చెప్పాడు.

కర్తవ్యం తెలుసు. కానీ సమాధానం మన దగ్గర లేదు.

అప్పుడు ఆయన ఆవిడకి బ్రహ్మవిద్యను అపాదన చేస్తూ ఆల్కాట్‌తో చెప్పాడు,

శ్రీ "ఒరేయ్! హ్యూమన్ ఎవల్యూషన్‌లో ఏనాడు ట్రూత్ వాడ్ని పర్మిట్ చేస్తే అనాడు వాడు ట్రూత్ దగ్గరకు వస్తాడు కాని, నువ్వు గమ్మత్తులు, గారడీలు చూపిస్తే రాడురా!" అని ఒక ఉదాహరణ ఇచ్చాడు.

ఈ రూమ్‌లో నువ్వు కూర్చుని పది సంవత్సరాలు ప్రొద్దున్నే భగవద్గీత చదువు కుంటూవుంటే నీ పెంపుడు కుక్క ఉంటుం దనుకో రూమ్‌లో, చూస్తూ ఉంటుంది రోజూ. ఈ 10 సంవత్సరాలు కూడా నువ్వు ఏం చేస్తున్నావనేది దానికి కాంప్రహెండ్ అవటానికి అవకాశం లేదు అన్నాడు.

బికాజ్ ఎవల్యూషన్‌లో దానికి నీకూ గల్ఫ్ ఉంది కనుక. నువ్వు భగవద్గీత చదువుకుంటున్నావు అని దానికి తెలుస్తుందా?

శ్రీ అలాగే హ్యూమన్ ఎవల్యూషన్‌లో నువ్వు పర్టిక్యులర్ పాయింట్‌కి వస్తే కాని ఆత్మవిద్య లేకపోతే బ్రహ్మవిద్య అనేటటువంటిది అబ్బదు.

-- దాని యందు నువ్వు ఎవేకెన్ అవ్వాలి కాని, అది నీకు ఇండాక్ట్రినేషన్ కాదు, దటీజ్ నైదర్ పొలిటికల్ నార్ రెలిజియస్, జాగ్రత్తగా అర్థం చేసుకోమని చెప్పాడు.



అలాంటి గురువుల దగ్గర ఆవిడ తయారైంది. తయారైన తరవాత మనకు, ప్రపంచానికి 2 మహా గ్రంథాలు ఇచ్చింది.

① ఒకటి, ఐసీస్ అన్‌వీల్డ్ అనేటటువంటి గ్రంథం, చాలా పెద్దది. ఆ మాటకు అర్థం "తెర తొలగింపబడెను".

అంటే మాయ, మాయ అవ్వల ఏమున్నది అనే దాని గురించి ప్రపంచంలో మొట్ట మొదటగా బ్రహ్మవిద్యా గ్రంథముల యందు ఏమున్నదో ఇంగ్లీష్‌లో పొరపాటు లేనటువంటి అనువాదం అది ఒక్కటే.

❋ బైబిల్‌లోంచి అయినా సరే, వేదాల లోంచి అయినా సరే, ఖురాన్‌లోంచి అయినా సరే ఈ రెలిజియస్ మెల్ల కంటి దృష్టితో లేకుండా ఉన్నటువంటి ఆ సరైనటువంటి దృక్పథం, గ్రహణం అందులోనే కనిపించింది. ఆ తేడాలూ చూపించింది ఒక్కచోట.

సూక్ష్మ శరీరాలతో జీవిస్తొన్నటువంటి జీవరాశులకి స్థూల శరీరాలు, నరజన్మ వచ్చినప్పటి కథ చెపుతూ బైబిల్‌లో కోట్స్ ఆఫ్ కిన్ ఇచ్చాడు గాడ్ అని జెనెసిస్‌లో వ్రాసుకున్నది.

అంటే భౌతిక శరీరముల యొక్క నిర్మాణ సృష్టి వ్రాయబడి ఉన్నది అని చెబితే కేవలం చర్చివాడు ఇది ఒప్పుకోకపోవచ్చు. హీ మే థింగ్ దట్ గాడ్ ఈజ్ ఏ జెలిషియల్ టైలర్ అనొచ్చు.

అందుకని అందులో ఉన్నటువంటి ది వేరు, ఇందులో ఉన్నది వేరు. ఇది పూర్తిగా ఆవిడ నేర్చుకుని దానికి కావలసినటువంటి రచనంతా ఆ పుస్తకంలో ఇచ్చింది.

అందులో 2 భాగములు ఉంటాయి. మొదటి భాగం అంతా అప్పటికి ఉన్నటువంటి సైన్స్. రెండవ భాగం అంతా అప్పటికి ఉన్నటువంటి థియాలజీ.

✧ ప్రపంచములో సమస్త మతములు కూడాను, అంతకు ముందు శతాబ్దముల తరబడి ఉన్న సైన్స్ అనే పేరుతో వస్తొన్నటువంటివి అన్నీ ఏ రకంగా అభివృద్ధిచెందుతూ వస్తున్నాయో,

✧ ప్రాచీన యుగంలో ప్రపంచంలో అన్ని జాతులలోనూ కూడా సైన్స్ ఎంత వరకూ ఎడ్వాన్స్‌మెంట్ అయిపోయి మేన్‌కైన్డ్ తనని తాను సూసైడల్‌గా వార్ పేరులో చంపేసుకొని మళ్ళీ ప్రిమిటివ్ మేన్‌గా ఎన్ని మాట్లు భూమి మీదకు వచ్చిందో,

✧ మళ్ళీ కూడాను ఆ అనుభవం లేకుండా, ఆ బుద్ధి లేకుండా మళ్ళీ ఇంటర్నేషనల్ వార్ పేరుకే మళ్ళీ ప్రిమిటివ్‌గా ఎలా వెళుతూ ఉంటుందో,

✧ ఇప్పుడు కూడా ఎలా వెళుతుందో ఈ సైకిల్స్ అన్నీ ఇచ్చింది.

❃ ఇప్పుడు మనం ఎరుగున్నటువంటి సైన్స్‌లో మిస్సింగ్ లింక్స్ ఏమిటో, బ్లండర్స్ ఏమిటో ఆ వెనకటి పుస్తకాలు మనం తీసుకుని అన్ని జాతులకు ఉన్నటువంటి పవిత్ర గ్రంథాలు తీసుకుని చదువుకుంటే అందులోంచి ఈ మిస్సింగ్ లింక్స్‌ని ఎలా ఫిలప్ చేసుకోవచ్చో, అలాంటివి చాలా ఇచ్చింది.

---

⊕ ఆవిడ ఆ గ్రంథం వ్రాసిన తరవాత ఈ శతాబ్దిలోనో, దాదాపు ఈ 50, 90 ఏళ్ళలోనో మిస్సింగ్ లింక్స్ సైన్స్‌లో రెక్టిఫై చేసుకున్నవి, ఆవిడ చెప్పిన ప్రకారం సైన్స్ సర్దుకున్నవి చాలా ఉన్నాయి, ఎప్పుడైనా మనం సావకాశంగా చెప్పుకుందాం.

***ఉదాహరణకు,***

చంద్రుడు భూమిలోంచి ఒక ముక్క బ్రద్ధలై బయటికి వెళ్ళిపోయి భూమి చుట్టూ తిరుగుతున్నాడు, దాని అగాధమే ఇప్పుడు మనం ఎరుగున్న పసిఫిక్ మహా సముద్రం అని ఇప్పటికీ కూడా నమ్మినటువంటి ధృతరాష్ట్రస్థితిలోనే సైన్స్ ఉన్నది.

❃ కానీ ఏనిషియంట్ సైంటిస్ట్‌లు ప్రకారము, థియాసఫిస్ట్‌లు ప్రకారము కూడాను ఇప్పుడు మనం ఉన్న భూగోళానికి ముందు భూగోళముగా పని చేసిన ఒకానొక మృత గోళము ఇప్పటి చంద్రగోళము.

-- ఇటీజ్ ఏ డెడ్ ప్లానెట్, ఓల్డర్ దేన్ ద ఏజ్ ఆఫ్ దిస్ ప్రజెంట్ ఎర్త్.[1]

---

1 - ఆస్ట్రాలజీ మీద ఇచ్చిన నోట్సులో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు చంద్రుడు గురించి వివరణ ఇస్తూ, "చాలామంది ఆధ్యాత్మిక శాస్త్రవేత్తలు చంద్రుడు ఒక డెడ్ ప్లానెట్ అని, పృథ్వీ పరిణామక్రమంలో దాని పాత్ర పూర్తయి పోయిందని వివరిస్తారు. కాని అది నిజము కాదు. చంద్రుడు ప్రస్తుతానికి ఇంకా గ్రహరూపము దాల్చని ఒక గ్రహతత్త్వపు ప్రభావముల కిరణాలకు రిఫ్లెక్టర్‌గా పని చేస్తున్నాడు" అని తెలియజేశారు.



ఇలాంటివి డైమెట్రికల్లీ అపోజిట్‌వి ఒక పాతికో, ముప్పయో ఉన్నాయి. దేర్ కెన్ నెవర్ బీ ఏ కాంప్రమైజ్ బిట్వీన్ ది సైన్స్ ఆఫ్ ది ఏన్షియంట్ నేషన్స్ అండ్ ది ఎక్స్ పెరిమెంట్ అండ్ ట్రయల్ మెథడ్స్ ఆఫ్ ద మోడరన్ సైన్స్.

❃ కొన్నాళ్ళు పోయాక అప్పటికి సర్దుకోవాల్సిందే, వుయ్ హేవ్ టూ వెయిట్ అన్‌టిల్ దెన్.

ఇది ఊరికే ఉదాహరణ ప్రాయంగా చెప్పాం. ఇట్లాంటివి చాలా ఉన్నాయి. అవన్నీ కూడా ఆవిడ వ్రాసింది.

వేదములలో ఏమున్నది, ఉపనిషత్తులలో ఏమున్నది, పురాణములలో ఏమున్నది, ఇవన్నీ కూడా వివరించి వ్రాస్తున్నామని చెప్పి మసిపూసి మారేడుకాయ చేసి, తెలిసినా, తెలియకపోయినా ఇష్టం వచ్చినట్టుగా వ్రాస్తున్నటువంటి పండితులు ప్రపంచంలో చాలా మంది ఎక్కువైనారు ఇప్పటికి.

అలాంటి పండితుల చేత చెప్పబడి తత్త్వాలు, గ్రంథాలు వ్రాసినటువంటి మేక్స్ ముల్లరు, అతని అనుయాయులు అంధప్రాయముగా, నాన్‌సెన్సికల్ థింక్స్ ఇన్ ది నేమ్ ఆఫ్ సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ది ఈస్ట్, అవన్నీ పుచ్చుకొని, మళ్ళీ ఆ మిస్‌కన్సెప్షన్స్ అన్నీ తిరగదోడుతూ,

② ఇది ఇలాగ చదువుకోవాలి, అది అలాగ చదువుకోవాలి అని చెప్పి చాలా జాగ్రత్తగా వ్రాసుకొంటూ వచ్చినటువంటి మహాగ్రంథం,

-- ఆ గురువులు తాకి ఇచ్చినటువంటిది, సీక్రెట్ డాక్ట్రిన్ అనే పేరుతో రెండవ మహాగ్రంథం వ్రాసింది.

ఈ రెండు గ్రంథములు ప్రపంచానికి ఆవిడ ఇచ్చింది.

☺ థియసాఫికల్ సొసైటీ మెంబర్స్ ఎన్నడూ చదువుకోరుకాని, బయటివాళ్ళు, మనలాంటి వాళ్ళం అప్పుడప్పుడూ కొంత చదువుకొంటూ ఉంటాం, కనువిప్పుగా ఉంటూ ఉంటుంది.

❃ సైన్స్‌లో అప్పుడు ఆవిడ ఇచ్చిన కరెక్షన్స్ చాలా ఉన్నాయి.

ఉ గ్రావిటేషన్ అనేటటువంటిది 'లా' కాదు, అది అబద్ధం అని ఆ పుస్తకంలో వ్రాసింది.

-- లా ఆఫ్ మేగ్నిటిజమ్‌కి కరోలరీ తప్ప అది, అంత కంటే ఇంకేం లేదు అని వ్రాసింది.

న్యూటన్స్ లా, హాఫ్ ఆఫ్ ఇట్ కరెక్ట్, హాఫ్ ఆఫ్ ఇట్ నాట్ కరెక్ట్ అని రెండూ కూడా ప్రూవ్ చేసింది. ఈ హాఫ్ మనం తీసుకోకూడదు, అంధప్రాయంలోకి వెళతాం. ఈ హాఫ్ మనం తీసుకోవచ్చు!

ఎందుకు తీసుకోవాలో, ఎందుకు తీసుకోకూడదో కూడా ఇచ్చింది. ఇట్లాంటివి ప్రపంచంలో ఉన్నవి ఇచ్చింది.

- అలాగే అన్నిటికంటే ముందు ద టెక్నికల్ నో హౌ ఆఫ్ యూజింగ్ ఒన్ వండర్‌ఫుల్ మెషీన్, అది తెలియక మానవుడు దెబ్బతింటున్నాడు.
- -- దటీజ్ మేన్.

మానవుడు తన మనస్సు, తన ఊహాపోహలు, ఇష్టాయిష్టాలు, తన శరీరము, దాని నిర్మాణము, దానికి కావలసినవి, మనస్సు, దానికి కావలసినవి, మానవుడికి, సమాజానికి, సంఘానికి ఉన్న సంబంధాలు, ఇవన్నిటినీ నిర్ణయించుకొనే ముందు,

- ఈ శరీర తత్త్వము, వ్యూహము అనేటటువంటి దాన్ని, టెక్నికల్ నో హౌ పెద్దవాళ్ళ దగ్గర నేర్చుకోకుండా ఈ ఇన్‌స్ట్రుమెంట్ ఉపయోగించుకుంటే,
- -- 25, 30 ఏళ్లు వచ్చేసరికి హెల్త్‌లోను ఫెయిలయిపోయి,
  సొసైటీలోను ఫెయిలయిపోయి,
  ఆఫీసులోను ఫెయిలయిపోయి,
  ఫ్యామిలీలోను ఫెయిల్యూరైపోయి,
- -- చివరకి హీ ఈజ్ స్వోదర్డ్ ఇన్‌టూ సమ్ బ్లయిండ్ ఫిలాసఫీ.

అది కాకుండా ఉండేటటువంటిది ఎట్లావుంటుందో, ఆ సబ్జెక్ట్ కూడా ఆవిడ ఇచ్చింది.

- మొట్టమొదట సైన్స్ ఆఫ్ మేన్ తెలియకపోతే, ఎన్ని సైన్సెస్ తెలుసుకున్నా ముష్టి ఎత్తుకునేటందుకు కూడా పనికిరావు అని చెప్పింది.

ఈ ఇన్‌స్ట్రుమెంట్‌ని ఉపయోగించుకోవటం చేతకాకపోయాక, ఆ ఇన్‌స్ట్రుమెంట్‌తో సాధించుకునేటటువంటివి ఎంతవరకూ కలిసి ఉంటాయి?

- నీ ఇంద్రియములు, మనస్సు, నీ ఇన్‌స్ట్రుమెంట్ గురించి తెలుసుకోకుండా నీకు సత్యం అని కనిపించేది తెలుసుకుంటే ఎంత వరకూ యాక్యురసీ ఉంటుందో చూసుకో అని చెప్పింది.

ఇట్లాంటివి అన్నీ కూడా చెప్పింది.



ఒక సంవత్సరం ఇలా నన్ను వదిలిపెట్టినట్లయితే ఆవిడ ఏమేమి చెప్పిందో పాయింట్ బై పాయింట్ నేను చెప్తాను.

కానీ పెద్దల్ని స్మరించటం మాత్రమే ఈ రోజు నా ఉద్దేశ్యం. కొంచెం సంయమనం తక్కువ అవటం వల్ల కొంచెం సబ్జెక్ట్‌లోకి అప్పుడప్పుడూ వెళ్ళిపోతూ ఉంటాం. అంతకంటే ఇంకేం లేదు. సెల్ఫ్ కంట్రోల్ అనేటటువంటి దాని దగ్గర వస్తుంది తేడా.

అలాంటి ఆమె జన్మదినం ఈ రోజు.

మోడరన్ సైన్స్ డెవలప్‌మెంట్ గురించి మూడు వాక్యములు ఆమె గురువు ఇచ్చినవి ఆమె ఇచ్చింది.

- అంటే ఆ మౌర్యాగారికిన్నీ, కుతుహూమీ లాల్‌సింగ్‌కిన్నీ కామన్‌గా ఉన్నటువంటి డిసైపుల్, శిష్యుడు ఒకడు ఉన్నాడు. ఆయన్నే మాస్టర్ జ్వాలకుల్ అంటారు.
- -- ఆయనే ఆవిడకు ఆ బుక్ లో చాలా భాగాలు డిక్టేట్ చేసింది.

ఆవిడ చాలా అట్టర్ పావెర్టీలో ఉండేది. తినటానికి తిండి ఉండేదికాదు ఆ పుస్తకాలు వ్రాస్తున్నప్పుడు. ఒకొక్కప్పుడు పేపర్లలో ఆర్టికల్స్ వ్రాసి అమెరికాలో, ఆ వచ్చిన డాలర్లతో కొద్ది కొద్దిగా భోజనం చేస్తూ పుస్తకాలు వ్రాసేది. ఆ బయోగ్రఫీ మీరు చదివితే తెలుస్తుంది.

- ఒకొక్కప్పుడు భోజనం చేయటానికి డబ్బులు లేక ఆమె, ఆమె దగ్గర ఉన్నటువంటి ఈ ఆల్కాటు, ఇద్దరు కలిసి టీ నీళ్లు త్రాగుతూ బండి నడిపించేస్తూ ఉండేటటువంటివాళ్లు.

ఆ మాస్టర్స్, "ఏం ఈవిడకు కావలసింది ఎందుకు అడగదు మనల్ని? మనల్ని అడిగితే ఇస్తాంకదా!" అని వాళ్లు అనుకుంటుండేవాళ్ళు.

- "మాకు కావలసింది ఏదో వాళ్ళకి తెలియాలికాని, మేం అడగటమెందుకు?" అని ఈవిడ.

కాని 24 గంటలు పనిచేసి పెడుతూనే ఉంది.

"సీ హౌ దట్ ఓల్డ్ డెవిల్ ఈజ్" అన్నాడు ఒక రోజు మేస్టారు. "అడగదు, అడగదు!" అంటే,

అప్పుడు చివరికి ఈవిడ అన్నది, "ఇలా ఆయన పనిచేస్తూ, ఇలా ప్రక్కకి పడిపోయి చనిపోతాను. అప్పుడు ఆయన కళ్ళు చల్లగా ఉంటాయి. దెన్ హీ నోస్ వాట్ ఈజ్ కంపాషన్ ఈజ్" అని సమాధానం వ్రాసింది ఉత్తరానికి.

గురువుకి, శిష్యుడికి మధ్య అలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరిగినాయి.

✤ "అంతేగాని, నేను నోరు తెరిచి అడగవలసిన అవసరం నాకేముంది?

-- నీ సర్వీస్‌లో నేను ఉన్నప్పుడు ఇటీజ్ యువర్ డిస్‌గ్రేస్, ఇఫ్ ఐ డై."

✤ గాడ్‌ని అడగవలసినవి అడిగింది.

అంటే, గురువులో గాడ్‌ని చూసింది. అట్లాంటి రోజులు కూడ నడిచినాయి.

అట్లాంటప్పుడు కూడ ఆవిడని డిసెర్ట్ చేయకుండా ఆవిడతో కూడా ఉన్నటువంటి ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. ఈవిడ పుస్తకాలు వ్రాస్తూవుంటే తెల్లకాగితాలు తెచ్చి అక్కడ ప్రక్కన పెట్టేవారు.

ఈవిడ ఒకొక్క రోజు వ్రాసిన పేజెస్‌కి రిఫరెన్స్ పుస్తకాలు, క్రాస్ రిఫరెన్స్, అడుగున ఫుట్‌నోట్‌లో ఇచ్చినటు వంటివి 50, 60, 70 పుస్తకాలు ఉండేవి.

❋ ఆవిడ ఉట్టి కాటేజిలో ఉండేది, పుస్తకాలు ఏమీ ఉండేవి కావు.

-- అడుగున రిఫరెన్స్ ఇచ్చినప్పుడు పేజి నెంబర్, తరవాత చాప్టర్ నెంబరు వేసేస్తూవుండేది పుస్తకానికి.

-- వీళ్ళు ప్రెస్‌లో ప్రింటింగ్‌కి ఇవ్వటానికి వాళ్ళు లండన్ లైబ్రరీలో ఈ పుస్తకాలు చూసి, రిఫర్ చేసుకుని అవి కరెక్ట్ అని కనుక్కునేటప్పటికి ఈవిడ ఒక్క రోజు వ్రాసినటువంటి పేసేజెస్, పేజెస్‌కి, చూసి వెరిఫై చేయటానికి వాళ్ళకి 8, 9 రోజులు పట్టేది.

అంటే ఎక్కడయినా రిఫరెన్స్ కావలసివస్తే ఈవిడ అలా చూస్తూవుండేది ఆకాశంలోకి. అక్కడ హిమాలయాస్‌లో ఆ విలేజ్‌లో ఆయన ఆ పుస్తకం ఇలా ఓపెన్ చేసి, ఇలా కిటికీలో పట్టుకునేవాడన్న మాట, లైట్ వేసి. అది చూసి ఈవిడ రిఫెరెన్స్, ఆ పేజ్ నెంబరు వేసేసేది. ఆయన అక్కడ ఆ పుస్తకం మూసేసేవాడు.

❋ ఇలాగ తరవాత కూడ జరిగింది, ఇప్పుడు కూడా జరుగుతోంది.

ఉదాహరణకి హిమాలయాలలో ఒక విలేజ్‌లో కూర్చుని బ్లావెట్స్కీ వెళ్ళిపోయిన తరవాత ఉన్నటువంటి శిష్యురాలు ఏలీస్ - ఎ - బెయిలీకి 24 పుస్తకాలు డిక్టేట్ చేశాడు అదే గురువు, జ్వాలకూల్ అనేటటువంటి ఆయన. మొన్నమొన్నటి దాకా ఉన్నదావిడ.

✪ 24 బుక్స్ కూడ ఆవిడ న్యూయార్క్‌లో ఉండి డిక్టేషన్ తీసుకుంది.

-- ఈయన హిమాలయాస్ నుంచి డిక్టేషన్ ఇచ్చాడు.



-- 24 బుక్స్ కూడ 1933 ఆ ప్రాంతాల్లో ప్రింటయినాయి.

⊕ ప్రపంచంలో అందరికీ తెలుసును.

-- ఇండియన్స్‌మి నూతిలో ఉన్నటువంటి కప్పలం కనుక మన ఇండియా వాళ్ళకే కొంచెం తక్కువ తెలుసు ఇట్లాంటి విషయాలు.

❋ ఆ 24 వాల్యూమ్స్ కూడా వరల్డ్‌లో చాలా మంది చదువుకొని సైన్సులో అడ్వాన్స్ అయిన వాళ్ళు ఉన్నారు.

✤ ఇప్పటికీ కూడా మైత్రేయ సంఘ అని న్యూయార్క్‌లో ఉన్నది.

-- హిమాలయాస్ లోంచి రోజూ కూడ పేసేజెస్ డిక్టేట్ అవుతూవుంటే, వాళ్ళు అక్కడ వ్రాసుకుంటూ ఉంటారు.

తరవాత ఏడాదికి ఒక మాటు ఆ గురువు అక్కడికి వెళితే, వారికి ఆ పేసేజెస్ చూపించి, ఏమన్నా తప్పు వ్రాసుకున్నామా, సీయింగ్ త్రూ స్పేస్ అనే దాంట్లో మాకు క్రమశిక్షణలో తేడా ఉండటం వలన తప్పు వ్రాసుకున్నామా? అని సరిచేసుకుంటారు. తొందరగా వెరిఫై అవటంకోసం, ముగ్గురితో సైమల్‌టేనియస్‌గా వ్రాయిస్తూ వుంటారు. ఎర్రర్స్ మినిమైజ్ చేసుకునేటందుకు ముగ్గురివీ కూడా కంపేర్ చేసుకుంటారు.

❋ ఈవెన్ టుడే ఇటీజ్ బీయింగ్ కండక్టెడ్ అండ్ టుమారో ఆల్సో ఇట్ విల్ బీ కండెక్టెడ్. ఎందుకంటే,

-- ఇప్పటికి 5000 సంవత్సరాలు నుంచి జరుగుతోంది ఈ ప్రక్రియ.

దీనికి సంబంధించిన వాళ్ళకి అమెరికా వాళ్ళని కాని, ఇండియా వాళ్ళని కాని, ఇంగ్లాండ్ వాళ్ళని కాని, ఇట్లాంటివి, గేదెలు, కుక్కలు, మనుష్యులు అన్నట్లుగా ఏం ఉండదు. ఇటీజ్ ఏ లివింగ్ బీయింగ్ ఇన్ ఏ బోడీ అనేటటువంటిది తప్ప మిగిలినటువంటివి ఏమీ లేవు.

ట్రూ సెక్యులర్‌గా డెమెక్రసీ ఎక్కడ ఉంటుందంటే, అక్కడే ఉంటుంది కాని, మనం చూస్తున్న చోట ఉండదు.

తెల్లవారి లెగిస్తే మన పొట్టకి కావాలి, మన పెళ్ళాం పిల్లల్ని రక్షించుకోవాలి, మన దగ్గిర సెక్యులరిజం ఏం ఉంటుంది? హౌ ఇటీజ్ పొజిబుల్ టూ లివ్ లైక్?

⊕ ♠ ఇన్ని ఆబ్లిగేషన్స్‌తో బ్రతకవలసినటువంటి, కూలి బ్రతుకుతో ఉన్న

❋ టువంటి మనకి ఇండిపెండెంట్స్ ఎక్కడ్నుంచి వస్తుంది?

⊕ కానీ ఇప్పటికీ అది నడుస్తోంది.

సైన్స్ మీద 3 సెంటెన్స్‌లు ఆనాడు నైన్టీన్త్ సెంచరీ ఎండింగ్‌లో వాళ్ళు ఇచ్చారు. ఆ 3 సెంటెన్స్‌లు చెప్పి నేను విషయం విరమిస్తాను.

① 1895 లో సైన్స్ ఎలా ఉందంటే,
సైంటిస్ట్ ఎలా ఉన్నాడంటే, హీ ఈజ్ స్లేవ్ ఆఫ్ మేటర్.

-- అంటే మేటర్‌లో వెరిఫై అయితేకాని నమ్మేటటువంటి స్థితిలో లేనటువంటి గ్రుడ్డి స్థితిలో ఉన్నాడు సైంటిస్ట్ అని చెప్పారు. ఇది 1895 లో.

② 1995 లో ద సైంటిస్ట్ ఈజ్ మాస్టర్ ఆఫ్ స్పేస్.

ఈ సెంటెన్స్‌లు 1894 లో వ్రాయబడ్డాయి.

ఇన్ 1895 ద సైంటిస్ట్ ఈజ్ ఏ స్లేవ్ ఆఫ్ మేటర్. శవం మీద బేతాళం ఎలా అయితే బతుకుతుందో అలాగ మేటర్ మీద బ్రతికినటువంటి దుస్థితిలో ఉన్నాడు 1895 లో సైంటిస్ట్ అని ఒక జ్యోక్, కార్టూన్ కూడా దాని మీద వేశారు. మేటర్ పైన ఫోర్సెస్ ఉంటాయంటే నమ్మే స్థితిలో లేడు ఇంకా.

ఇన్ 1995 సైంటిస్ట్ ఈజ్ ఏ మాస్టర్ ఆఫ్ స్పేస్.

③ 2095లో మేన్ ఈజ్ ఫిజికల్లీ బ్రాడ్‌కాస్ట్ త్రూ స్పేస్. ఇది 3 వ సెంటెన్స్.

-- అంటే ఒకచోట ఒక కేబిన్ ఉంటుంది. దాంట్లోకి వెళ్ళి మనం తలుపు వేసుకుని, మనం ఏ దేశంలో, ఏ ఊరు వెళ్ళాలో, రేడియో కాని, టీవీ కాని ట్యూన్ చేసుకున్నట్టుగా చేసుకుని డోర్ వేసుకుంటే లోపల ఇక్కడ మన శరీరం అణువులలో కలిసిపోయి, అక్కడ మళ్ళీ కేబిన్‌లో ఫార్మ్ అవుతుంది. దటీజ్ 2095.

ఈ 3 సెంటెన్స్ ఇచ్చారు వాళ్ళు. వాటితో ప్రారంభిస్తుంది ఆ బుక్. ఆ జ్వాలాకూల్ అనేటటువంటి గురువు ఆ బుక్‌లో ఎక్కువ భాగం డిక్టేట్ చేశాడు.



ప్రపంచానికి ఆ రెండు పుస్తకాలు చేసినటువంటి మేలు ఏమిటో, అది చదువుకుని జీవితంలో ఆచరణకు పెట్టుకున్నటువంటి వాళ్ళకు తెలుస్తుంది.

ఏ కూర అయినా, ఏ పదార్థమయినా దాన్ని తిన్నవాళ్ళకు మాత్రమే రుచి తెలుస్తుంది అని మీ ముందు నేను సవినయంగా ఈ విషయాన్ని పెట్టగలను.

నేనూ ఆ మార్గంలోనే వెళుతున్నాను. ముఖ్యంగా 2, 3 పాయింట్లు నా లైఫ్‌ను గైడ్ చేస్తున్నవి ఉన్నాయి.

① నేను కోరిన ఎడ్యుకేషన్ నా పిల్లలతో పాటు కావలసినవాళ్ళకి ఇవ్వటం.

-- అదే చేస్తున్నాను ఇప్పటికీ, రేపు కూడా అదే చేస్తాను,
నా పిల్లలు కూడా అదే చేస్తారు.

✪ ఐ టుక్ కేర్ దట్ మై చిల్డ్రన్ ఆల్సో డు నాట్ సెన్డ్ దైర్ చిల్డ్రన్ టూ ద మార్కెట్ ప్లేసెస్ ఆఫ్ లిటరసీ ఇన్ ద నేమ్ ఆఫ్ ఎడ్యుకేషన్.

-- పాఠశాలలకు పంపకుండా విద్యా ఆలయములు వచ్చిన తరవాత పంపిస్తాం.

-- మా హెడ్ మాస్టరులాంటి వాళ్ళు ఎవరన్నా ఆశ్రమం పెడితే పంపుతాం.

✲ పాఠశాలలు అంటే మార్కెట్ ప్లేసెస్ ఆఫ్ పాఠాలు.

-- విద్యా ఆలయములు అంటే టెంపుల్స్ ఆఫ్ విజడమ్.

మళ్ళీ వుయ్ హేవ్ టూ రివైవ్ ఒన్స్ ఎగైన్.
నౌ వుయ్ హేవ్ గాన్ టూ ఇన్ ద డౌన్ ట్రోడెన్ ప్రిమిటివ్ స్టేజ్.

✲ వుయ్ పర్చేజ్‌డ్ లిటరసీ ఇన్ ద ఫాల్స్ నేమ్ ఆఫ్ ఎడ్యుకేషన్,
ఒన్స్ ఎగైన్ ఐ కన్‌ఫర్మ్‌డ్.

② యంగ్ ప్యూపుల్‌లో కొంత మందిని అయినా సరే జాబ్ హంటింగ్ కోసం వాళ్ళ టైమ్ కాల్చుకుంటూ తిరగటాన్నించి ఇవతలికి మళ్ళించి,

-- సొసైటీకి వాళ్ళు సర్వీస్ చేస్తుంటే వాళ్ళ జీవనోపాధికి ఏ విధమైన లోటూ ఉండదు అనే సొల్యూషన్ టెనబుల్‌గా కనిపెట్టి 15 సంవత్సరాలు అయింది.

⊕ దాని ఎక్స్‌పెరిమెంట్ నా చిల్డ్రన్‌తో నేనే స్టార్ట్ చేశాను.

-- లేకపోతే పొలిటికల్ స్లోగన్స్‌లాగ ఉంటుంది. ఎవడూ నమ్మడు.

ఈ లోకం అంతా పాడయిపోతోంది. అంతా పాపం ఎక్కువైపోయింది అని అరుస్తూవుంటే, ఏడిచాడులే అనుకుంటారు. ఎవడు నమ్ముతాడు?

దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి అని, అవీ ఇవీ గోడల మీద వ్రాసే వాల్ రైటింగ్ లాగ ఉంటుంది.

❋ వాడి గోడ మీద, వీడి గోడ మీద వ్రాసేటటువంటి స్కాండ్రల్ ప్రతీవాడూను కూడాను ప్రజాక్షేమం కోరేవాడే గనక అయితే ఇంకేం ఉందండి!

-- నా గోడ మీద నేను వ్రాసుకుందాం అనే మంచితనం నాకు ఉండాలికాని, మీ గోడ మీద, మీ గోడ మీద వ్రాయటానికి షేమ్ లేనటువంటి బగ్గర్‌ని, నేను సొసైటీ మేలు కోరుతున్నానంటే ఎవడు నమ్ముతాడు?

-- నో ఫూల్ బిలీవ్ ఇట్.

✤ అందుకని నా పిల్లలతో నేనే స్టార్ట్ చేశాను.

**నేను చెప్పాను,**

ॐ "మీకు ఏనాడైనా ఉద్యోగం కావాల్సి వస్తే, <u>నా మూవ్‌మెంట్ నాకు ఫెయిల్యూర్ క్రిందే లెక్క.</u>

-- మీరు చూసుకోవాల్సిందేకాని నేను చూసిపెట్టేదేం లేదు."

❀ ఉద్యోగం అక్కర్లేకుండా,

-- మీరు పది మందికి ఉద్యోగాలు ఇచ్చే మార్గం,

-- ఎవడ్నీ కొంప తీయక్కర్లేకుండా ఉండే మార్గం,

-- 10 రూపీస్ సర్వీస్ సొసైటీకి చేస్తే, 5 రూపీస్ మనం పుచ్చుకుంటే, మనకి మన ఫ్యామిలీకి సరిపోయి, చారిటీ చేయటానికి కూడా సరిపోతుంది అనేటటువంటిది ఈ 15 ఏళ్ళ నుంచి నా చిల్డ్రన్‌కి నేను ప్రూవ్ చేశాను.

నా చిల్డ్రన్‌తో పాటు ఇంకా కొంతమందికి నచ్చి నా వెంట వస్తున్నారు, ఇప్పటికే నంబర్ ఈజ్ మోర్ దేన్ 4000. చాలు!



"ఎంత చేశారు?" అంటే,

❀ చేసేది ఇందరిలో ఉండేటటువంటి ఒక్కడే కనుక,

-- ఇన్ని శరీరాలు వాడివే కనుక,

-- వాటర్‌లో ఐస్ క్రిస్టల్స్ ఎలా అయితే కట్టుకుంటాయో, అలాగే ఇంత మంది శరీరాలు కట్టుకుంటున్నాయి కనుక, నేను ఎంత చేశాను, ఇంకొకడు ఎంత చేశాడు అనే పాయింట్ ఏం లేదు.

-- ఈ క్రిస్టల్ ద్వారా ఎంత జరిగిందనేది నా పిల్లలును, నన్ను ఫాలో అయిన వాళ్ళు చూసుకుంటారు. దాని కోసమే విత్ ది సేమ్ స్పీడ్ ఐ ప్రొసీడ్.

❋ ఐ నెవర్ నెవర్ వెయిట్ ఫర్ ఎనీ ఒన్.

-- బట్ ఐ రిసీవ్ ఎనీ కో- ఆపరేషన్ ఫ్రమ్ ఎనీ ఒన్.

-- ఎవర్నీ కూడా నేను తృణీకరించినటువంటిదికాని, తిరస్కరించినదికాని లేదు. ఎవరి కోసము వెయిట్ చేసినది కూడా లేదు.

❀ నేను చేయదల్చుకున్న పని ఏనాడూ ఆపలేదు నేను.

డిస్పెన్సరీ పెడదామని అనుకొన్న రోజున కూడా నా 5 రూపాయిలు నేను పడేశాను, దాంతో మందులు కొనుక్కొచ్చాను. నా దగ్గర మందులు పుచ్చుకునేటటువంటి వాళ్ళు ఒక పదిమంది, 4 రోజులు అయ్యేటప్పటికి పది 5 లు వేశారు. అవి పెట్టి మందులు కొనుక్కొచ్చారు.

5000 మంది మందు పుచ్చుకుంటే, 500 మంది మందు కొంటే, ఇంకా ఎక్కి తొక్క మిగిలిపోతాయి హోమియోపతీలో మందులు. అంటే, మోర్ వేల్యుబుల్ అండ్ లెస్ కాస్ట్లీ.

మొదటే మనవి చేశాను.

ఈ విధానం అక్కడా నచ్చింది, అక్కడా నచ్చింది, అక్కడా నచ్చింది, చివరికి అలా వ్యాపించింది.

♠ కాని ఎక్కడా కూడా నా అంతట నేను వెళ్ళి ఎవరి మీదా ఏదీ రుద్దలేదు. అయామ్ నాటే పొలిటీషియన్.

-- నాకు ఇది కావాలని ఎవరైనా అడిగితే, ఇన్వయిట్ చేస్తే, అక్కడికి వెళ్ళకుండా మాననూ లేదు ఏనాడూ కూడాను.

ఎక్కడైనా కావాలి అంటే తప్పకుండా అక్కడకు వెళతాను. పిలవకుండా ఎక్కడికీ వెళ్ళి మీరు ఇది వినండి మొర్రో అని చెప్పి వాళ్ళ మీద రుద్దటంకాని, అట్లాంటిది ఎన్న డూ చేయలేదు.

అదర్ కంట్రీస్ వాళ్ళు కూడ నన్ను ఇన్విటేషన్ చేస్తేనే, వాళ్ళ ఇన్విటేషన్ మీదే వెళుతున్నాను ప్రతి సంవత్సరం.

వాళ్ళకి అక్కడ నా పద్ధతులు నచ్చి నాయి అని ఆశ్రమం పెట్టమని వాళ్ళు అడి గితేనే ఆశ్రమం పెట్టాను. మొట్టమొదట తడవ నేను వెళ్ళినపుడు 13 లేక్స్ ఆఫ్ రూపీస్ నా లెక్చర్స్‌కి వాళ్ళు ఇచ్చినటువంటి డొనేషన్స్ వచ్చింది. "పట్టికెళ్ళండి" అన్నారు.

♣ అంటే, ఇండియా వాళ్ళు ముష్టివాళ్ళు అని వాళ్ళకి తెలుసు.

అమెరికా వచ్చినా, ఇంగ్లాండ్ వచ్చినా, ఫ్రాన్స్ వచ్చినా, భారతీయుడు ఎందుకు వస్తాడు అంటే,

✧ పొలిటీషియన్‌గా వస్తే గోధుమలు, పాలపొడి కోసం వస్తాడు.

✧ మిషనరీగా వస్తే, నేతి డబ్బాలు కోసమూను, తరవాత సెకండ్ హేండ్ టెర్లిన్ చొక్కాలు కోసం వస్తాడు.

✧ స్టూడెంట్‌గా వస్తే స్కాలర్‌షిప్ మాదా కబలం కోసం వస్తాడు.

✧ స్వామీజీగా వస్తే లెక్చర్స్ చెప్పి డాలర్స్ అడుక్కునేందుకు వస్తాడు.

☞ ఇండియా నుండి అడుక్కునేందుకు తప్ప ఇంక దేనికీ రారు అనే టటువంటి పేరు మన మొహాన బ్రాండెడ్.

అదీ ఈ 50 ఏళ్ళల్లో మనం చేసుకున్న పని.

-- ఇండియా నుండి వస్తున్నాడంటే, ఎవిరి ఒన్ నోస్ దట్ అనదర్ బెగ్గర్ ఈజ్ కమింగ్.

అంటే మనం అలా బిహేవ్ చేశాం, వాళ్ళని అని తప్పులేదు. మనం బెగ్గింగ్‌కి తప్ప ఏ కంట్రీకీ ఇంతమట్టుకు గత 50 ఏళ్ళల్లో వెళ్ళింది లేదు.

వివేకానంద వెళ్ళిపోయిన తరవాత ఎవడు వెళ్ళినా, విత్ ఏ డర్టీ చీక్ హీ వెంట్ దేర్ అండ్ బెగ్గిడ్ సమ్.



శ్రీ వివేకానంద ఒక్కడే సింహంలాగ వెళ్ళాడు.

మళ్ళా ఎప్పుడైనా అలాంటిది జరగాలి.

అందుకని ఆ అలవాటు చొప్పున "ఈ డబ్బులు పట్టుకెళ్ళండి ఇండియాకి, అక్కడున్న పూర్ ప్యూపుల్‌కి పనికొస్తాయి" అన్నారు.

✧ అంటే, మనం అక్కడకెళ్ళి "ఇక్కడంతా అన్నం తింటంలేదు" అదీ, ఇదీ, వెధవ వాగుడు అంతా వాగుతూ ఉంటాం.

-- తెలుసుకదా, అక్కడకెళ్ళిన వాళ్ళం ఏం వాగుడు వాగుతూ ఉంటామో!"

శ్రీ అంటే, <u>వుయ్ ఆర్ బోర్న్ బెగ్గర్స్ అండ్ బోర్న్ స్లేవ్స్.</u>

-- ఈ రెండూ మన రక్తంలోనే ఉన్నాయి. ఇంకా పోలేదవి. లేక్స్ ఆఫ్ ఇయర్స్ నుంచి అవి ఉన్నాయి.

-- <u>అవి ఏనాడైనా కనుక పోయినట్లయితే చాలా ఆశ్చర్యం!</u> అంతకంటే ఇంకేం లేదు.

ఏ రోజయినా సరే మనం బయటి నుంచి ఏదైనా తెచ్చుకోవ టమేకాని, తినటమే కాని, వాడూ వీడూ పెడితే తినటమేకాని, మనం చేసుకొని తినటం లేదు.

☞ స్పిరిట్యువల్ ఫీల్డ్‌లో కూడా ఎవడో అవతారమూర్తి వచ్చి మనల్ని రక్షిస్తాడు అనేటటువంటి స్కాండ్రలిస్ట్ నేచరే కాని, మన కర్తవ్యం ఏమున్నది అనేటటువంటిది చాలా తక్కువ.

-- మిచ్యువ్ ఆఫ్ నేచర్ ఎక్కువ మన దేశంలో.

ఇన్‌స్టింక్టివ్ తక్కువ.

క్షమించండి!

-- కాదు అంటే మీరు చెప్పండి! ఇప్పుడు చెప్పినవి కాదు అని మీరు అన్నట్లయితే, నేను మీ శిష్యుడినై మీతో పాటు వస్తాను.

కనుక "ఇవి పట్టుకెళ్ళండి" అన్నారు.

"పట్టికెళ్ళటంకాదు, నా పని మీకు ఏమైనా నచ్చినట్లయితే, మీరు కూడా అదే పని ఇక్కడ చేయండి" అన్నాను.

అనేటప్పటికి ఫస్టన బెల్జియమ్‌లో వరల్డ్ టీచర్ ట్రస్ట్ సెంటర్ లియోజ్ అనే సిటీలో స్టార్టయింది. తరవాత బ్రసెల్స్‌లో ఒకటి స్టార్ట్ అయింది, తరవాత ఫ్రాన్స్‌లో స్టార్టయింది, స్విట్జర్లాండ్‌లో స్టార్టయింది.

అన్ని దేశాల్లో కూడా ఇప్పుడు సస్వరంగా రోజూ వేదాధ్యయనం చేసేటటువంటి బెల్జియమ్ నేటివ్స్, ఫ్రెంచ్ నేటివ్స్, స్విస్ నేటివ్స్ సంఖ్య, నా ఆశ్రమాలలో చేస్తూవున్న వాళ్ళు 1200 మంది దాటి ఉన్నారు.

తరవాత రోజూ, నిత్యం రెండుపూట్లా గాయత్రీ చేసుకుంటూ, నా చేత ఉపనయనం అయినటువంటి వాళ్ళు 2000 పై చిల్లర ఉన్నారు.

అంటే, "వాళ్ళకు నేర్పవచ్చునా?"

"అంటే, మనం మానవచ్చునా?"

వెన్ వుయ్ ఆర్ నాట్ ఫిట్ టూ డూ ఇట్, లెట్ ద ఫిట్ మేన్ టూ డూ ఇట్. మనం ఏడ్చి లాభం లేదు, అంతకంటే చేసేదేం లేదు.

- మనం ఎప్పుడైతే ఫిట్ కాదని ప్రూవ్ అయిందో, ఫిట్ మేన్ తప్పకుండా చేస్తాడు.
- ఎందుకంటే, ప్రపంచం ఎవడి మొహానా ప్రొద్దుక్రుంకదు.

-- ఎప్పుడూ కూడా ఒక ప్రక్కన ప్రొద్దుక్రుంకుతూ ఉంటే, ఇంకొక ప్రక్కన ప్రొద్దు లేస్తూ ఉంటుంది,

-- భూపరిభ్రమణం యొక్క లక్షణం అది. దటీజ్ ద లా ఆఫ్ నేచర్.

మన మొహాన డస్క్ వస్తూవుంటే, తెల్లవాళ్ళ మొహాన డాన్ వస్తూవుంటుంది. భూమి తిరుగుతూ వుంటుంది కనుక మనం ఏడ్చి లాభం లేదు, మొత్తుకుని లాభం లేదు.

అందుకని ఈ మధ్య ఉపనయనాలు, వివాహాలు కూడా అక్కడ్నుంచి ఇండియా వచ్చి, వైజాగ్‌కి వచ్చి, సంవత్సరానికి ఒక మాటు మన బ్రదర్‌హుడ్ వాళ్ళంతా కలుసుకుంటూ ఉన్నటువంటి గురు



పూజలులోనే చేసుకుని వెళుతున్నారు వాళ్ళు. బికాజ్ దే లైక్డ్ ఇట్. ఇదీ దీని వృత్తాంతం.

ఇంక వరల్డ్ టీచర్ అనేటటువంటి దానికి జగద్గురువు అనేటటువంటి మాటకు ఇంటర్నేషనల్ థియాసఫిస్ట్లు పెట్టుకున్నటువంటి ఇంగ్లీష్ టెర్మ్ అది.

వరల్డ్ టీచర్ ట్రస్ట్ అనే పేరు జగద్గురుపీఠము అనేటటువంటి దానికి ఇంగ్లీష్ పేరు. మనకు కృష్ణం వందే జగద్గురుం అని ఉన్నది. కృష్ణుడుగాకాని, రాముడుగా కాని, ఏసుక్రీస్తుగాకాని, గౌతమ బుద్ధుడుగా కాని దిగివస్తూవుండేటటువంటి ఒకానొక వెలుగు ఏదైతే ఉన్నదో, దానిని "వరల్డ్ టీచర్" అని అంటారు.

✧ వాళ్ళు పెట్టుకుంటామంటేను దానికి సంబంధించిన పేరును నేను సజెస్ట్ చేశాను. అది కూడ నేను పెట్టలేదు.

***ఎందుకంటే,***

- ఏదైనా సంస్థలు పెట్టటం, దాంట్లో పెద్ద పెద్ద ప్లానులు వెయ్యటం, దాని మీద నాకు ఎక్కువ నమ్మకం ఆనాడూ లేదు, ఈనాడూ లేదు.

తాత్కాలికంగా కొన్ని సంస్థలు పెట్టబడతాయి,

ఆ పని, ప్రయోజనం నెరవేరిన తరవాత ఆ సంస్థలు తీసివేయబడతాయి కూడాను.

పెద్ద పెద్ద మహా సామ్రాజ్యాలు లాంటివి, యూనివర్సిటీలు లాంటివి వెళ్ళిపోయాయి. ఇప్పుడు మనం నలందాలో కాని, తక్షశిలాలో కాని, లేకపోతే మొహంజదారోలోకాని, హరప్పాలోకాని చూసినట్లయితే, లేకపోతే ఒక బాబిలోనియాలోకాని, ఎస్కీరియాలోకాని వెళ్ళి చూసినట్లయితే, రోమ్‌లో ఉన్న కొలీసియా ప్రక్కన నించొని చూసినట్లయితే, పర్పజ్ సెర్వ్ అయిపోయి, మానవుడు ఆ పర్పజ్‌లో ఫెయిలైపోయిన తరవాత ఆ రూయిన్స్ ఎట్లా వుండిపోతాయో మనకి కనిపిస్తాయి.

ఈనాడు మనం లక్షలు పోసి కట్టిస్తున్న బిల్డింగ్స్, ఇవన్నీ కూడాను మానవుడు వాటిని అనుభవించే అర్హతను కోల్పోయిన తరవాత రాబోయే మానవజాతి వెనకవాళ్ళు కట్టించినవి అని చెప్పి, రూయిన్స్‌గా చూసుకోవటానికి పనికొస్తాయి తప్ప, వుయ్ కాన్ట్

ఎసిమిలేట్ దెమ్ అండ్ హిస్టరీ ప్రూవ్స్ సో.

పిరమిడ్లు కంటే ఎక్కువవి కట్టలేం కదా! క్షమించండి!

టవర్ ఆఫ్ పీసా కంటే ఎక్కువది కట్టలేంకదా! కోప్పడకండి!

"కట్టగలము, ఉహూ!" అంటే అది వేరే విషయం. కట్టి పడిపోకుండా చూడాలి కదా ఇన్నాళ్ళు. వాళ్ళవి ఎన్నాళ్ళు ఉన్నాయో టవర్స్, అందులో పదో వంతు అయినా ఉండేటట్లుగా చూసుకోవాలి కనీసం.

- ఆ సామర్థ్యం ఉన్న జాతులే, పెద్ద పెద్ద మహా మహా హేమాహేమీ జాతులే ఎప్పుడైతే ఈజ్ లివింగ్‌లోకి వచ్చారో,
-- ఎప్పుడైతే పవర్ లవింగ్‌లోకి వచ్చారో,
-- ఎప్పుడైతే రెడ్ టేప్‌లో ఎంటరయ్యారో,
-- ఎప్పుడైతే గ్రూపిజమ్స్‌లోకి వచ్చారో,
-- అప్పుడు దే కిల్‌డ్ దెమ్‌సెల్వ్స్ అండ్ కిల్‌డ్ ఈచ్ అదర్ అండ్ లా ఆఫ్ నేచర్ ఈజ్ ఆల్వేస్ బీ సేమ్.

- ఎన్స్ ఎగైన్ ద సేమ్ థింగ్ హేపెన్స్, ఇఫ్ యూ బిహేవ్ సో.
-- దేర్ ఈజ్ నో ఎక్సెప్షన్.

నేచర్‌లో వీడు మొనగాడని ఎక్సెప్షన్ ఉండదు. ఎండలో నించుంటే కాళ్ళు కాలవు వీడు మహాత్ముడు అని ఉండదు. బూట్లు తొడుక్కోవాల్సిందే.

ఇఫ్ యూ వాన్ట్ టూ లివ్,
యూ హేవ్ టూ బిహేవ్ బెటర్.

ఇప్పుడు కూడా వరల్డ్ మొత్తం అదే క్రైసిస్‌లో ఉన్నది. ఛాలెంజింగ్ సిటుయేషన్‌లో ఉన్నది.

"ఓ నరులారా! మీరు మిగతా జంతువుల్లాగా, పశుపక్షుల్లాగా,
గాడిదలు, కుక్కలు, గేదెలు వీటిలాగా మామూలుగా బ్రతగ్గలరా?
లేక మిమ్మల్ని మీరు చంపుకోగలరా?
డిసైడ్ ఫర్ యువర్‌సెల్ఫ్"



విత్ ఆల్ యువర్ నాలెడ్జ్ అండ్ విజ్‌డమ్
ఆర్ యూ మోర్ బీస్ట్‌లీ దేన్ ద బీస్ట్స్?
ఆర్ కెన్ యూ లివ్ ఎట్‌లీస్ట్ ద బీస్ట్స్?

అని ఛాలెంజింగ్ సిట్యుయేషన్‌లో ఇంటర్నేషనల్‌గా మనం ఉన్నాం. కాదని మీరు చెప్పినట్లయితే, ఎట్లా కాదో చెప్తే, మీ శిష్యుడిగా నేను వస్తాను.

---

కనుక మన కర్తవ్యం మనం ఆచరించక తప్పదు ఎవడైనా సరే, ఆనాడైనా ఈనాడైనా సరే. అంతకంటే పొడిచేసింది ఎవరూ లేరు. నేను కూడా అంతకంటే పొడిచేశానని ఏనాడూ నమ్మి నన్ను నేను మోసపర్చుకోలేదు. ఈ 3 పాయింట్స్ నేను పెట్టుకున్నాను.

① నా పిల్లల్తోపాటు నేను ఏది ఎడ్యుకేషన్ అని నమ్మానో, మా నాన్నగారు ఏది ఎడ్యుకేషన్ అని నమ్మారో, అది కావాలి అన్నవాళ్ళకి మాత్రం ఇవ్వటం.
-- కావాలి అన్నవాళ్ళకి ఎన్నడూ డినై చేయకుండా ఉండటం.

ఈ కావాలన్న వాళ్ళల్లో కులంకాని, క్వాలిఫికేషన్‌కాని, రెడ్ టేప్‌కాని, లేకపోతే డొనేషన్ అనే పేరుతో లంచంకాని, సీట్సు రిజర్వేషన్స్ అనే పేరుతోకాని, ఇట్లాంటి ఫీచర్స్ ఏమీ బ్రహ్మవిద్యకు ఉండవు.

ఈనాడూ ఉండవు, ఎవడు ఏనాడు పెట్టినా ఏనాడూ ఉండవు. నా దగ్గర కూడా లేవు అట్లాంటివి.

మమ్మల్ని నడిపిన పెద్దలు దగ్గర లేవు కనుక, నా దగ్గర లేవు. అందుకని ఇదొక్కటి నడుపుకుంటూ వెళ్ళటం.

② అసలే అనేక ప్రక్కల నుంచి గవర్నమెంటుని జాబ్ హంటింగ్‌తో, ఎంప్లాయిమెంట్, అన్ ఎంప్లాయిమెంట్ ప్రొబ్లమ్‌తో ప్రెస్ అప్ చేస్తున్నాం.

- వై కాన్ట్ వుయ్ గివ్ సమ్ రెస్పైట్ టూ ది గవర్నమెంట్ అండ్ సీ దట్ ఇట్ ఈజ్ కాంకర్డ్ బెటర్.

మనం చేయవలసిన పని మనం చేయకుండా, "మాకేం ఇచ్చావ్, మాకేం ఉద్యోగం ఇచ్చావ్, మాకేం చేశావ్, ఈ సమాజం మాకేం చేసింది, ఈ గవర్నమెంట్ మాకేం చేసింది?" అని నాటకాలలో బీస్ట్‌లీ & ఏనిమలిస్‌గా మనం వింటూవుంటాం.

డ్రామాలో అరగంట సేపు ఈ సమాజం నాకు ఏం చేసింది అని అడుగుతూ వుంటాడు ఒకొక్క కేరక్టరు.

**కానీ ఒక్క మాట, ఒక్క క్వశ్చను,**

- మనం సమాజానికి ఏం చేశాం అనే క్వశ్చన్ వేసుకుంటే,
- -- విత్ వాట్ షేమ్‌లెస్ ఫేస్ వుయ్ కెన్ క్వశ్ఛన్ దిస్ సొసైటీ లైక్ దట్?

ఇవన్నీ కూడా లౌడ్ థింకింగ్, అంతకంటే ఇంకేం లేదు. ఇంతకంటే నేను చెప్పదగినటువంటిది ఏమీ లేదు.

③ కానీ, భగవంతుడు యొక్క అస్థిత్వం ప్రతివాళ్ళ హృదయంలోనూ ఉంది.

-- అది మంచిని కోరుట,
శాంతిని కోరుట,
ప్రేమను కోరుట.

- మనం బాగుండాలని ముందు కోరుకుంటాం, జంతుస్థితిలో ఉన్నప్పుడు.
- మనలాగే మిగతావాళ్లు బాగుండాలని తెలుసుకుంటాం, నరస్థితిలోకి మనం వచ్చాక.

రెండూ కూడా
నరజన్మ ఎత్తినవాడిలోనే ఉంటాయి.

ముందు నేను బాగుండాలి, నా భార్యాపిల్లలు బాగుండాలి, నా వాళ్ళంతా బాగుండాలి అనే జంతువులాగానే బిహేవ్ చేస్తాం అందరం. కొంచెం ముందు కెళ్ళేటప్పటికి మనలాగేకదా, ఎదుటివాడికి కూడా! ...... ఈ రెండే ట్రూత్.

---

పరలోకం ఉన్నదా లేదా అంటే, ఇహలోకంలో ఉన్న కర్తవ్యాలు ఆచరించటం అనేది ఎగ్గొట్టే గాడిదలకి ఆ జిజ్ఞాస వస్తుంది కాని, ఇహలోకంలో మన కర్తవ్యం మనం తిన్నగా చేస్తూవుంటే, అట్లాంటి స్పెక్యులేషన్స్‌కి అవకాశంకాని, తావుకాని లేదు.

- పరలోకం అంటే చచ్చిపోతే వచ్చేది కాదు.
- -- ఇప్పుడు మనం జీవిస్తోన్న లైఫ్‌లోనే మన పర్సనల్ రిక్వయిర్‌మెంట్సు, మనస్సు, ఇంద్రియాలు కాక, పైన ఇంకొక లైఫ్ ఏదైనా ఉంటే, దాన్ని పరలోకం అని పెద్దలు చెప్పారు గీత మొదలైన గ్రంథాల్లో.

మళ్ళా ఒక మాటు తిరగదీసి చదువుకుందాం.



అది కాకుండా శరీరం వదిలిపెట్టాక మళ్ళీ శరీరం వచ్చే లోపల వచ్చే లోకాలు ఉన్నాయా, లేవా అంటే,

ఉన్నాయని చెప్పినా ఇమాజినేషనే, లేవని చెప్పినా ఇమాజినేషనే.

- ఇప్పుడు మనం చేసుకునే పనులు ఎగ్గొట్టేటటువంటి లేజీఫెలోస్‌కి కావలసిన రటచ్‌చిట్ తప్ప నాకు అంతకంటే వాటి మీద కాన్ఫిడెన్స్ లేదు.

లైఫ్ ఆఫ్టర్ డెత్! వెస్ట్‌లో కూడా అదొక పెద్ద క్రేజ్ అయిపోయింది.

"వాటీజ్ యువర్ ఎక్స్‌ప్లనేషన్? లైఫ్ ఆఫ్టర్ డెత్ గురించి మీరేం చెప్తారు?" అని అడుగుతారు.

---

***అడిగిన చోటల్లా ఇదే చెబుతాను,***

- లైఫ్ బిఫోర్ డెత్ అనేది మనకు ఇంకా చాలా ఉన్నది.
- -- హేవ్ యూ ఫినిష్‌డ్ ఎవరి థింగ్?
  ఆర్ వుయ్ నాట్ ఇన్ ఎరియర్స్ విత్ రిగార్డ్ టూ అవర్ డ్యూటీ?

ఇది పూర్తి చేసుకోకుండా షేమ్‌లెస్ ఫేస్‌తో లైఫ్ ఆఫ్టర్ డెత్‌ని గురించి ఆలోచించటం లేజీనెస్ అవుతుందికాని, ఫిలాసఫీ అవదు.

---

ఇవి నా బిలీఫ్స్ కొన్ని.

కనుక ఎదుటి వాళ్ళలో ఉన్న మంచిని స్వీకరించి, మనకు చేతులు, కాళ్ళు ఎందుకు ఇచ్చారో, దాంట్లో ఉన్నటువంటి మంచిని పంచి పెట్టటానికి ప్రయత్నం చేసి, అట్లాంటివి చేసుకుంటూ తలవంచుకొని వెళ్ళిపోయేవాడికి, ఎదుటివాడు ఎవడూ అనే తుక్కు ప్రశ్న రాదు.

- వాడు ఏ మతం వాడు, నేను ఏ మతం వాడ్ని అనే ప్రశ్న రాదు.
- -- వాడు ఏ పార్టీవాడు, నేను ఏ పార్టీ వాడ్ని అనే ప్రశ్న రాదు.
- -- వాడు ఏ జాతి వాడు, నేను ఏ జాతి వాడ్ని అనే ప్రశ్న రాదు.
- -- పని చేసుకుంటూ వెళ్లే వాడికి వచ్చే ప్రశ్నలు కావివి.

పని ఎగ్గొట్టేటటువంటి వాడు, రైట్స్ కోసం పోట్లాడేటటువంటి వాడు, ఊరికే కూర్చుని ఆలోచిస్తూవుండే డిసీస్‌డ్ మైండ్స్ యొక్క ప్రొడక్ట్స్ ఇవన్నీ కూడా.

పనిచేస్తూ వెళుతూవుంటే మాత్రం ఇవి రావు. పని చేస్తున్నప్పుడు మైండ్ చాలా హెల్తీగా ఉంటుంది.

ఇవీ నేను నమ్మినవి.

మీకూ కూడ నచ్చినట్లయితే ఆచరించమని చెప్తూ, మీ సుఖాన్ని, శాంతిని, పరస్పరత్వాన్ని నేను ఆశిస్తున్నాను.

నేను ఇది వరకు వచ్చి ఇక్కడ ఉన్న రెండు మాసములు, ఇప్పుడు ఇక్కడ ఉన్న రెండు వారములు కూడాను మిమ్మల్ని కొంచెం ఎక్కువ పరస్పరత్వంలోకి తీసుకొచ్చిందని చెప్పారు.

అంతకంటే నేను కోరదగినటువంటిది, జన్మను ధన్యతనొందించేదీ ఏమీ లేదు.

వుయ్ హేవ్ టూ కమ్ క్లోజర్!

అదీ నాకు కావలసింది.

చాలా మంది కాళ్ళు పట్టుకొని దణ్ణం పెట్టారు ప్రొద్దున్నుంచి.

❀ అక్కడ కాదు మీ ప్లేస్, నా హృదయంలో అని చెప్పి చెబుతున్నాను.

☞ నా కాళ్ళ మీద పడటంకాదు,
మీ కాళ్ళ మీద మీరు నించోవాలి.

మీకు నా దగ్గర ప్లేస్ ఏమైనా ఉన్నాదా అంటే, కాళ్ళ మీద కాదు.

**ఎందుకంటే,**

ఇది ఎంప్లాయిమెంట్ కాదు, పొలిటికల్ హైరార్కీ కాదు, రెలిజియస్ హైరార్కీకాదు కాళ్ళ దగ్గర పడివుండటానికి.

మీ ప్లేస్ ఎక్కడైనా ఉందా అంటే, నా హృదయంలో ఉంటుంది.

తరవాత నా బేరం ఎప్పుడూ కూడా చాలా విలువైన బేరమే. మీ దగ్గర నుంచి ఎంత ఫీజు పుచ్చుకున్నాను అనే దానికన్నా, మిమ్మల్ని నేను కొనుక్కున్నాను. అంచేత నాకు ఉన్నంత సాటియైనటువంటి లాభమైన బేరం ఎవరి దగ్గరా ఉండదు.

ఇందుకు నా సంతోషాన్ని తెలియజేస్తూ,

స్వస్తి.



పాఠకులకు,

ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వ్యక్తి యొక్క ఆలోచనా విధానం, వ్యవహార శైలి డాక్టరీ కోర్సు అభ్యసించిన వ్యక్తిని పోలివుండవు. వీరిద్దరి జీవితవిధానంలో చాలా స్పష్టమైన వ్యత్యాసం మనకు గోచరిస్తుంది.

నేర్చుకొన్న విద్యను బట్టి, చేపట్టిన వృత్తిని బట్టి వ్యక్తుల భౌతిక జీవితవిధానాల్లో ఉండే తేడాలను మనం గమనిస్తానే ఉంటాం.

❀ భగవంతుడు లేదా గురువులపై పరిపూర్ణ విశ్వాసం ఉంచి, జీవితాన్ని సమర్పణామయంగా గడిపిన ఆధ్యాత్మిక వేత్తల యొక్క జీవిత విధానం కూడ విలక్షణంగానే ఉంటుంది.

ఆనాటి దేశకాల పరిస్థితుల్లో సమాజంలో ఉన్న జీవిత విధానానికి, మహాత్ముల జీవిత విధానం సాధారణంగా విభిన్నంగా ఉండటం వలన మొదట్లో వారందరూ పిచ్చివాళ్ళుగా పరిగణించబడటం మనం అనేక మంది మహాత్ముల చరిత్రలలో గమనిస్తూనే ఉంటాం.

❀ కానీ ఆనాటి సామాజిక సమస్యలకు ఈ జీవన్ముక్తుల జీవిత విధానమే ఔషదంగా గుర్తించిన తదుపరి సమాజం వారిని యోగులుగా, అవతార పురుషులుగా కీర్తించటం జరిగింది.

సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు పరిచయ వాక్యాల్లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారు, "ఆధ్యాత్మికత అనే పదం ఈనాడు అనేక విభిన్న, వ్యతిరేక అర్థాలు ఇస్తోంది.

❀ "అనేక మంది భక్తులు, మహర్షులు, మానవజాతిని అభ్యుదయమార్గంలో నడిపిస్తోన్న మహా మానవులు, వైజ్ఞానికులు, సిద్ధపురుషులు మొదలగు వారందరి "జీవితాలు" మానవజాతికి అందిస్తున్న సందేశమే "ఆధ్యాత్మికత" లేక "గుప్తవిద్య" అన్నారు.

ప్రతీ గురువూ కూడ "మై లైఫ్ ఈజ్ మై మెజేస్" అని అంటూ వుంటారని చెప్తూ, వాళ్ళు ఏం చెప్తున్నారు అనేది చూడకండి, వాళ్ళు ఎలా జీవిస్తున్నారో చూసి, వాళ్ళని ఫాలో అవ్వండి అని శ్రీరామకృష్ణగారు తెలియజేస్తూ ఉంటారు.

తూర్పు గోదావరి జిల్లా, ముమ్మిడివరం హైస్కూలులో పనిచేస్తోన్న మిత్రులు శ్రీ టి.వి.యస్. శాస్త్రిగారు 1998 ప్రారంభంలో స్వర్ణయుగము పత్రికలో 'సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు' ఆర్టికల్స్ చూసి శ్రీరామకృష్ణ గారి వివరాలు తెలుసుకోవటానికి నన్ను కలిశారు.

మాస్టర్ ఇ.కె. గార్ని గుండెల నిండా నింపుకొన్న శ్రీశాస్త్రిగారు మేడమ్ బ్లావెట్స్కీ గురించి ఇ.కె. గారు ఇచ్చిన ఉపన్యాసం తాలూకు ఆడియో కేసెట్‌ని ఆ సందర్భంలో నాకు ఇచ్చారు.

అప్పటికే పురాణపురుషుడు, పురుషమేధం, మంత్రజాలం వంటి రచనలు చదివి ఇ.కె. గారి మీద అభిమానాన్ని పెంచుకొన్న నేను, వారి మాటల్ని కేసెట్ రూపంలో వినగలగటం నా అదృష్టమనే భావించాను తప్ప, ఆ కేసెట్‌ను ఈ విధంగా పుస్తకరూపంలో అందించే సౌభాగ్యానికి నోచుకుంటానని ఆనాడు భావించలేదు.

థియాసఫీని అందించిన మేడమ్ బ్లావెట్స్కీ జీవిత విశేషాలు గురించి మాత్రమే కాకుండా, థియాసఫీని తమ జీవితంలో సాక్షాత్కరింపజేసుకొన్న మాస్టర్ ఇ.కె. గారి జీవితం ఈనాటి సమాజానికి "ప్రాక్టికల్ థియాసఫీ"గా ఏ విధంగా మార్గదర్శనం చేయగలదో ఈ ఉపన్యాసంలో మనం గమనించవచ్చును.

సీక్రెట్ డాక్ట్రిన్ మొదటి భాగం అయిన కాస్మోజెనెసిస్‌పై శ్రీరామకృష్ణగారు ఇచ్చిన 17 ఉపన్యాసాలను పుస్తకాల రూపంలో చదివిన పరిజనులకు మేడమ్ బ్లావెట్స్కీ గురించి, థియాసఫీ గురించి తెలుసుకోవాలని అన్పించటం సహజం.

వారికి ఈ పుస్తకం ఉపయోగపడటమే కాకుండా ఆ మార్గంలో వెళ్ళడానికి కావలసిన ప్రేరణను ఇస్తుందని భావిస్తున్నాను. ఇంత విలువైన కేసెట్‌ను అందించిన మిత్రులు శ్రీ టి.వి.యస్. శాస్త్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకొంటూ,

గురు సీతారామ్



స్వర్ణయుగము మాసపత్రికకు మరియు మాస్టరుగారి సాహిత్యానికి ఆర్థిక సహాయము అందజేసిన ఈ దిగువ పరిజనుల సౌజన్యంతో ఈ పుస్తకము పునర్ముద్రించబడినది.

| | |
|---|---|
| శ్రీ ఆర్. చంద్రశేఖర్ | హైదరాబాద్ |
| శ్రీ జి. చెన్నకేశవరావు | ఉండవల్లి సెంటర్ |
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |